# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 04 ఫిబ్రవరి 2024


## గడ్డం ప్రతాప్ రాజుకు యువ పారిశ్రామికవేత్తగా ఉత్తమ అవార్డు

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



ఓబులవారిపల్లె మండలం బొమ్మవరం గ్రామానికి చెందిన యువ పారిశ్రామిక వేత్త గడ్డం ప్రతాప రాజుకు హైదరాబాదు రవీంద్ర భారతి ఆడిటోరియంలో తేజస్విని కల్చరల్ అసోసియేషన్ సంక్రాంతి సంగమం ద్వారా యువ పారిశ్రామిక వేత్తగా గడ్డం ప్రతాప్‌రాజుకు ఉత్తమ అవార్డు అందించినట్లు ఆయన సోదరుడు గడ్డం చెన్నల్ రాజు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలోనే కాకుండా హైదరా బాదులో యువత ఉద్యోగ భృతి కల్పిస్తూ వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించి బొమ్మవరం గ్రామాభివృద్ధికి తోడ్పా టు అందిస్తున్నట్లు పలువురిచే ప్రశంసలు అందుకుంటున్నారు. ఇలాంటి అవార్డులు రావడం మా ప్రతిభను గుర్తించి అవార్డు ఎంతో ఆనందంగా ఉందని గడ్డం సోదరులు అవార్డు అందించిన వారికి అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు

దువ్వూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



మండలంలోని జొన్న సాగు చేసిన రైతులకు ప్రభుత్వం మద్దతు ధరతో జొన్నలు కొనుగోలుకు కేం ద్రం ఏర్పాటు చేస్తోందని సివిల్ సప్లై అధికారి అర్జున్‌రావు టెక్నికల్ అధికారి సాయి సాహితులు తెలిపారు. శనివారం దువ్వూరులోని జొన్న సాగు చేసిన రైతుల పొలాల్లో ఉన్న జొన్నల నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ తెల్ల జొన్నలను ప్రభుత్వం రూ.3180తో కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం నుంచి ఎడమడక, కాన గూడూరు, జిల్లెల్ల గ్రామాలకు గాను కానగూడూరు రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉంటుందన్నారు. మంగళవారం పెద్దజొన్నవరం, దువ్వూరు, మూడిండ్లపల్లె, నీలాపురం గ్రామాలకు సంబంధించి దువ్వూరు సచివాలయంలో అందుబాటులో ఉంటుందని బుధవారం గుడిపాడు, చిన్నసింగనపల్లె, బీమునిపాడు, అన్నపుసాత్రపు గ్రామాల్లో గుడిపాడు గ్రామ సచివాలయంలో అందు బాటులో ఉంటుందన్నారు. జొన్నసాగు చేసిన రైతులు ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు.

# తహశీల్దార్లకు బదిలీలు బాధ

## డీటీలకు ఇన్‌ఛార్జిల ఆశ

రాజంపేట,ఫిబ్రవరి 02,ప్రభాతవార్త:



బదిలీల బాధతో జిల్లాలోని తహశీల్దారులు సతమతమవుతుంటే డిప్యూటీ తహశీల్దారులు మాత్రం ఎప్పుడెప్పుడు వీరు బదిలీపై వెళ్తారా, తామే ఇన్‌ఛార్జి బాధ్యతలు చేపట్టి ఉన్న కాడికి దోచుకుందామా.. అని ఆరాటపడు తున్నట్లు తెలు స్తుంది. ఇప్పటికే రాజంపేట, రైల్వేకోడూరు, నియోజకవర్గంలో పని చేస్తున్న డిప్యూటీ తహశీల్దారులు ఇన్‌చార్జిలుగా పనిచేసి కొంత మంది అధికార వ్యామోహా నికి ఆదాయాలకు బాగా అలవాటు పడినట్లు తెలుస్తుంది. మరికొన్ని మండలాలలో డీటీలు ఇన్‌ఛార్జిలుగా పనిచేసి చాలా భూములకు అక్రమ ఆన్‌లైన్లకి పాల్పడి లక్షల రూపాయలు అక్రమంగా సంపాదించడమే కాకుండా రైతుల మధ్య మండలాలలో చాలా వరకు చిచ్చులు రేపి నివాదాలకు దారి తీసినట్లు తెలిసింది. గతంలో ఎన్నికల సమయంలో లేదా తహశీల్దార్లు ఏదైనా సెలవులపై వెళితే ఆ సమయాలలో వారి వద్ద ఉన్న పెన్‌డ్రైవ్‌ను డీటీలకు ఇచ్చి వెళ్లడం జరిగింది. ఆ సమయా లలో ఇన్‌ఛార్జిలుగా వ్యవహరించిన ఈ డీటీలు చేతివాటం చూపి అక్రమంగా బాగానే సంపాదించారు. ఇలాంటివి కూడా గతంలో రాజంపేట, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు, పుల్లంపేట లలో జరిగాయి. సంబంధిత తహశీ ల్దారు తిరిగే విధులకు రాగానే వాటిని పసిగట్టడం తో వీరు చేసిన అక్రమ ఆన్‌లైన్లను తొలగించారు. దీంతో లక్షలు ఇచ్చి అన్‌లైన్ చేయించుకున్న రైతులు తమ పేర్లు ఆన్‌లైన్‌లో లేక పోవడంతో కార్యాలయాలపైకి గొడవలకు వచ్చిన దాఖలాల ఉన్నాయి. ఇదే తరహాలో ప్రస్తుతం రాన్నున్న ఎన్నికల సందర్భంగా అధికారులకు స్థానచలనం బదిలీలు జరుగుతున్నాయి. ఇవి ఈ రోజా, రేపా అన్నట్లు ఉండడమే కాకుండా రాష్ట్రంలో 600మంది తహశీల్దార్లు బదిలీలపై వెళ్తారని ఏవైనా పెండింగ్ పనులు చేయించుకునేందుకు రైతులు, ఇతరులు కార్యాలయం చుట్టూ రాత్రింబవళ్లు తిరుగుతున్నారు. దీంతో సంబం ధిత అధికారులు ఎప్పుడు బదిలీలు వస్తే వెళ్ళిపోవాలని కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సమాధానాలు చెప్పలేక బాధపడుతుంటే ఇదే అదనుగా డీటిలు ఇన్‌ఛార్జిలుగా వేయించు కునేందుకు పాకులాడుతున్నట్టు తెలుస్తుంది ఒక్క రోజు ఇన్‌ఛార్జిగా చేసినా తమ సత్తా, చేతివాటం చూపించ వచ్చని అను కుంటున్నట్టు తెలిసింది. ఇప్పటికే కొంత మంది తహశీ ల్దారు బదిలీ అయితే తాము ఇన్‌ఛార్జి బాధ్యతలు చేపడతామనీ, మీకు ఏం కావాలో అది చేస్తామని చెబుతూ లక్షలాది రూపాయలు తీసుకున్నట్లు సమాచారం. ఎపుడు ఏమి జరుగుతుందో తెలియదు కానీ అప్పుడే ఎవరి ఆన్‌లైన్లు అయినా తొలగించేందుకు, ఎవరి పేరుతోనైనా ఎక్కించేందుకు సెటిల్ మెంట్‌లు చేసుకున్న ట్టు తెలిపి తొలిగిస్తే ఒక రేటు, ఎక్కిస్తే మరో రేటు నిర్ణయించి పాపులు కదుపుతున్నట్లు సమా చారం. దీని కోసం ప్రజాప్రతినిధుల పలుకుబడి కూడా ఉపయో గించుకుంటున్నట్లు తెలిసింది.

# ఈవీఎంలు, స్ట్రాంగ్‌రూములు పరిశీలించిన కలెక్టర్

## పోలింగ్ స్టేషన్లు తనిఖీ



పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాట్లు జోరందుకున్నాయి. ఎన్నికల కమిషన్ నుండి అందిన ఆదేశాలతో జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ శనివారం రాజంపేటలోని పోలింగ్ స్టేషన్స్‌తో పాటు ఈవీఎం మిషన్లను, స్ట్రాంగ్ రూముల ఏర్పాటు వాటి నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు. స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూములను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. వివిధ శాఖల అధికారులతో సమీక్షలు జరిపారు. ఇప్పటికే ఎన్నికల కమిషన్ ప్రతినిధులు వచ్చి కలెక్టర్లతో, ఎస్పీలతో, సంబంధిత ఇతర అధికారులతో ఎన్నికల నిర్వహణకు సంబంధించి శాంతి భద్రతలు, చెక్‌పోస్టుల ఏర్పాటు, ఓటర్ల నమోదు, మూడేళ్లుగా ఒకేచోట ఉన్న అధికారుల బదిలీ చేయడం తదితర ఇతరత్రా అంశాలపై సమీక్షలు జరిపి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇకపోతే ఈ సందర భంగా కలెక్టర్ యుద్ధప్రాతిపదికన ఎన్నికలకు సిద్ధం కావాలని కూడా వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వ హణలో భాగంగా పోలింగ్ నిర్వహణకు అవసరమైన పోలింగ్ స్టేషన్స్‌లో కనీస వసతులతో పాటు సౌకర్యాలపై కలెక్ట ర్ తగు సూచనలు చేశారు. పోలింగ్ నిర్వహించే అన్ని పాఠశాలల్లో మరుగుదొడ్ల వసతితో పాటు వంట గదులతో పాటు ఎలక్ట్రికల్ ట్యూబ్ లైట్స్ వసతులు వంటి అంశాలను కూడా కలెక్టర్ పరిశీలన చేసినట్టు తెలుస్తోంది. ఈ నెలలోనే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ వెలువడ నున్నందున అధికారులు ఎన్నికల ఏర్పాట్లపై పూర్తిస్థాయిలో నిమగ్నమవు తున్నారు. ఎన్నికల ఏర్పాట్లు, ఎన్నికలకు సంబంధించిన మార్గదర్శకాలపై దృష్టి పెట్టి మరీ అధికారులతో సమీక్షతో పాటు పోలింగ్ స్టేషన్లు, స్ట్రాంగ్ రూములను కలెక్టర్ పరిశీలించినట్టు సమాచారం. ఈ సందర్భంగా ఈవీఎంలు, స్ట్రాంగ్ రూములు నిర్వహణలో ఎటువంటి లోపాలు ఉండకూడదని కూడా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల నిర్వహణలో స్ట్రాంగ్ రూముల ఏర్పాటు, వాటి నిర్వహణ అత్యంత కీలకమని, స్ట్రాంగ్ రూముల మ్యాప్‌లను బట్టి ఈవీఎం మిషన్లను తగిన రీతిలో ఏర్పాటు చేయాలని కూడా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. స్ట్రాంగ్ రూములలోకి నీరు ఎట్టి పరిస్థితుల్లో రాకుండా జాగ్రత్త పడాలని, ఎన్నికల నిర్వ హణకు అధికారులు, కళాశాలలు సహకారం అందించాలని కూడా కలెక్టర్ కోరారు. ఈ తనిఖీలో కలెక్టర్‌తో పాటు రాజంపేట ఆర్డీఓ మోహన్‌రావు, మండల తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి, రెవిన్యూ అధికారులు, కళాశాల అధ్యాపకులు, పాల్గొన్నారు.



ఈవీఎంను పరిశీలిస్తున్న కలెక్టర్



పోలింగ్ స్టేషన్లను పరిశీలిస్తున్న కలెక్టర్

# నాయకులు స్తబ్ధత వీడి గెలుపునకు కృషి చేయాలి

## సమన్వయ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో రాజంపేట నియజకవర్గ వైసిపి అభ్యర్థి ఆకేపాటి అమర్ నాథ్‌రెడ్డిని మంచి మెజారిటితో గెలిపించేందుకు పార్టీ నాయకులు సమిష్టిగా పని చేయాలని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, ఆయన సోదరుడు మేడా రఘు నాథ్‌రెడ్డి కోరారు. శనివారం స్థానిక మేడా భవన్‌లో సిద్దవటం మండల పార్టీ నాయకులతో జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మేడా సోదరులు సమన్వయ కమిటి సమావేశంలో నిర్వహించారు. ముఖ్యమంత్రిగా మరోసారి జగనన్న సిఎం కావాలంటే రాజంపేటలో వైసిపి అభ్యర్థిగా అమర్‌నాథ్‌రెడ్డి గెలవడం ఎంతో ముఖ్యమన్నారు. పార్టీ నాయకులు స్తబ్దతను వీడి చురుకుగా పనిచేయాలన్నారు. ఎన్నికలు ఎంతో దూరంలో లేవని త్వరలోనే నోటిఫికేషన్ వెలువడుతుందని పేర్కొ న్నారు. పార్టీ శ్రేణులు ఇప్పటినుంచే ఉత్సా హంతో పని చేసి రాజంపేటలో వైసిపి జెండా ఎగురవేసేలా చూడాలన్నారు. జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ముఖ్యమని, అందరం పార్టీలోనే ఉందామని, పార్టీ గెలిస్తే అందరికి సముచిత స్థానం దక్కుతుందని పేర్కొన్నారు. పార్టీలో పనిచేసేవారికి ఎప్పుడూ విలువ ఉంటుందని అన్నారు. పార్టీకి విధేయతగా పనిచేస్తే ఎప్పుడైనా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆకేపాటి అనిల్ కుమార్‌రెడ్డి, వైసిపి సిద్దవటం మండల ఇన్‌ఛార్జి మేడా మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న బంగారు స్వాధీనం

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా ఎస్‌పి కృష్ణా రావు ఆదేశాల మేరకు వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న బంగారు దొరికిన ఉదంతమిది . తిరుపతి-కడప రోడ్డు లో రాజంపేట టౌన్ వై జంక్షన్ వద్ద రాజంపేట అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.మద్దయ్యా చారి, యస్.ఐ లు సిబ్బంది తో వాహనములు తనిఖీ చేస్తుండగా తిరుపతి వైపు నుండి ఒక బ్రీజా కారు ముందు వైపు నెంబర్ ప్లేట్ లేకుండా రావడం చూసి, అనుమానం తో వాహనమును ఆపి డ్రైవర్ అతని ప్రక్కన కూర్చున్న వ్యక్తిని విచారించారు. .షేక్ అజ్మత్ (డ్రైవర్) ,కన్కేర్ మహమ్మద్ జిలాని బాష (ఓనర్) అని పోలీసులకు చెప్పారు. అనుమానం తో పోలీసులు వాహనమును క్షుణ్ణంగా తనిఖీ చేసారు. డ్రైవర్ సీటు క్రింద ఒక స్పాంజి దిండులాంటిది బరువుగా ఉండడంతో దానిని ఓపెన్ చేసి చూడగా మూడు కవర్ లలో బంగారు బిస్కెట్ లు కనిపించాయి. పోలీసులు వాటిని వేయింగ్ మిస్సన్ తో తూకం వేయించారు .మొత్తం బంగారు 1.338 కేజీ అని, యజమాని కన్కేర్ మహమ్మద్ జిలాని బాష సదరు బంగారంనకు సంభందిచి ఎలాంటి బిల్లులు లేవని చెప్పినట్లు పోలీసులు తెలిపారు. టాక్స్ ఎగవేత ఉన్నందు వలన రాయచోటి అసిస్టెంట్ కమీషనర్ వారికి తదుపరి చర్య నిమిత్తం రిపోర్ట్ పంపినట్లు సి ఐ తెలిపారు.



# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- ద్విచక్ర వాహనదారులు తప్పకుండా శిరస్త్రాణం ధరించాలి

35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవ ర్యాలీని ప్రారంభించిన సిఐ సుధాకర్‌రెడ్డి, ట్రాఫిక్ సిఐ మహబూబ్‌బాషా



రాయచోటిలో ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న సిఐలు



బద్వేలులో జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న ఎంవీఐ, సీఐ, ఎస్ఐలు

రాయచోటి, ఫిబ్రవరి 3, ప్రభాత వార్త :

రాయచోటిలోని ప్రమాద రహిత రహదారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రవాణాశాఖ, పోలీసు శాఖ పని చేస్తుందన్నారు. అర్బన్ సిఐ సుధాకర్‌రెడ్డి, ట్రాఫిక్ సిఐ మహబూబ్‌బాష, మోటారు వాహనాల తనిఖీ అధికారి అనిల్‌కుమార్‌లు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రవాణా శాఖ ఆదేశాల మేరకు గత నెల జనవరి 20 నుండి 19 వరకు 35వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా రాయచోటి మోటారు వాహనాల తనిఖీ అధికారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో చెక్‌పోస్టు శివనంది సర్కిల్ నుండి దిచక్ర వాహనదారులతో భారీగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అర్బన్ సిఐ, ట్రాఫిక్ సిఐలు పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ చెక్‌పోస్టు నుండి ఎస్ఎన్ కాలనీ మీదుగా నేతాజీ కూడలి వరకు కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారుల నిర్లక్ష్యం కారణంగానే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఈ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ భద్రతా మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి డ్రైవర్ కూడా లైసెన్స్‌లతో ఇతర డాక్యుమెంట్‌లను తప్పని సరిగా పెట్టుకోవాలన్నారు. ప్రతి కుటుంబం రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి వుండాలని కోరారు. పాదాచారులు కూడా రోడ్డు దాటుతున్న సమయంలో వాహనాల రాకపోకలను తప్పని సరిగా గుర్తించి రోడ్డు దాటాలన్నారు. మదనపల్లె రోడ్డులో ఎక్కువగా ప్రమాదాలు జరిగేవని, పోలీసులు ఆ రహదారిలో స్పీడ్ బ్రేకర్‌లు ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు జరగ కుండా నివారించగలిగామన్నారు. ఈ ర్యాలీలో డ్రైవింగ్ స్కూల్, షోరూమ్‌ల యాజమాన్యంతో పాటు ద్విచక్ర వాహనదారులు, ఎంవిఐ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### 35వ మాసోత్సవాలలో భాగంగా బైక్ ర్యాలీ

బద్వేలు,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఎంవీఐ కార్యాలయం నందు శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీని సీఐ యుగంధర్, ఎంవీఐ శేఖర్‌రావు ,ఎస్ఐ రవికుమార్‌లు జెండా ఊపి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు ఇస్తూ రోడ్డు నిబంధనలను తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు అధికమయ్యా యని ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అతివేగం పనికి రాదని, సూచిక బోర్డులను గమనించకుండా మద్యం తాగి వాహనాలు నడప రాదన్నారు. వాహనాలు నడిపేటపుడు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. 35వ జాతీయ రహదారి మాసోత్సవాలు యువశక్తి ద్వారా సామాజిక మార్పు ఏర్పడుతుందని తెలిపారు. అనంతరం రహదారుల వెంట భ ద్రతే నీ జీవితానికి నేస్తం అదిలేకుంటే నీ జీవితం అస్తవ్యస్థం అనే నినాదాలతో ఎంవీఐ కార్యాలయం నుండి నాలు గు రోడ్ల సర్కిల్ మైదుకూరు రోడ్డు, నెల్లూరు రోడ్డు, పోరుమామిళ్ల బైపాస్ రోడ్డు వరకు ఈ ర్యాలీ కొనసాగింది.ఈ ర్యాలీలో కానిస్టేబుల్ గౌస్, హోంగార్డు రమేష్, ఓబులేసు, అమ్మ డ్రైవింగ్ స్కూల్ కాలువ నాగరాజు, దీపక్ డ్రైవింగ్ స్కూల్ కాలువ చెన్నయ్య, హరీష్, లక్ష్మినారాయణ, టీవీఎస్ షోరూం జయ సుబ్బారెడ్డి, తదతర షోరూం మాజమాన్యాలు, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళల అభివృద్ధే వైసిపి లక్ష్యం

## ఆసరా నాలుగవ విడత నిధుల విడుదలలో ఎంపీ అవినాష్‌రెడ్డి

చక్రాయపేట ఫిబ్రవరి 03,ప్రభాతవార్త:



మండలంలోని స్థానిక కళ్యాణ మండపం శనివారం కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం రాష్ట్ర పరిధిలో డ్వాక్రా మహిళలకు ఎంతో ఉన్నత గోరుముద్ద మరెన్నో పథకాలతో ముందుకు పోతున్న వైయస్సార్ జగనన్న ప్రభుత్వం నాలుగో విడత ఆసరా విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు దాంతో సభలో ఉన్న డ్వాక్రా మహిళలంతా ఒక్కసురిగా జై జగనన్న జై అవినాష్ అన్న అంటూ చప్పట్లతో అని నినాదాలు చేశారు దీంతో వైయస్ అవినాష్ రెడ్డి డ్వాక్టర్ మహిళలతో శిరుస్సు వంచి నన్ను జగనన్న ఆశీర్వదించాలని కోరారు. దీంతోపాటు మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు అయితే ఏమి బ్రతక అంశం మీద ప్రతి పేదవానికి ఇండ్లు పింఛన్లు తదితర అంశాలపై చాలా క్లుప్తంగా వివరించారు దీంతో పాటు అభివృద్ధి గురించి ఆయన మాట్లాడారు దీన్ని మీరు గమనించి నట్లయితే మల్ల వైఎస్సార్ గవర్నమెంట్ నూటికి నూరు శాతం వచ్చే అవకాశం ఉంది తదుపరి అభివృద్ధి పనులు మరెన్నో చేస్తామని ఆయన కొనియాడారు ముందుగా చిలకమ్మ పల్లె గ్రామపంచాయతీలో ఉండేటువంటి నూతన గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు ఆ గ్రామ కార్యకర్తలు నాయకులు పలకరించి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని చెప్పారు దీంతోపాటు స్థానిక చక్రాయపేటలో ఉంటే కళ్యాణ మండపానికి కూడా ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమం మండల వైయస్ఆర్‌సిపి ఇన్చార్జ్ వైయస్ కొండారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి డ్వాక్టర్ మహిళలు అనుకున్న కన్నా భారీ సంఖ్యలో హాజరు కావడం విశేషం ఈ కార్యక్రమంలో పులివేందుల వైఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి ఏపీ టూరిజం బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి మొరం హరినా రెడ్డి వారి కుటుంబ సభ్యులు జెడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి రాష్ట్ర బ్రాహ్మణ సంఘం ప్రసాద్ స్వామి ఎంపీపీ మాధవి మండలంలోని గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేశారు సె గోవింద్ రెడ్డి ఎస్ఐ తన సిబ్బందితో బందోబస్తు కార్యక్రమాన్ని నిర్వహించారు.

### మసీదు శ్మశానవాటిక

# గోడను కూల్చడం దారుణం

## మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

కడప నగరంలోని యాఖున్ సాహెబ్ మసీదు బరెల్ గ్రౌండ్ ప్రహరీగోడను మున్సిపల్ అధికా రులు పడగొట్టడం దారుణమని మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా అన్నారు. శనివారం కడప నగరం లోని వైవీ స్ట్రీట్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో యాకూబ్ సాహెబ్ మసీదు బరెల్ గ్రౌండ్ ప్రహరీగోడను పడగొట్టకూడదని ముస్లిం మైనార్టీలంతా కలిసి ఎన్నో ఆందోళనలు చేపట్టామన్నారు. అధికారులు బరెల్ గ్రౌండ్ విషయాన్ని మున్సిపల్ అధికారులు కూల్చడం దారుణమన్నారు. ప్రహరీగోడ విష యాన్ని రాష్ట్ర పురపాలక శాఖ కలెక్టరుకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రహరీగోడను వెంటనే నిర్మించాలని కోరారు. లేనిపక్షంలో ముస్లిం మైనార్టీలంతా ఆందో ళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్య క్రమంలో ఎస్ఎస్‌జేఐసీ జాతీయ చైర్మన్ షామహ్మద్, అబ్దుల్‌ఖాదర్‌బాషా పాల్గొన్నారు.



## అమృత్‌నగర్‌కు మౌలిక వసతులు కల్పించాలి

### – సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు తహసీల్దారు కార్యాలయం వద్ద అమృత్‌నగర్‌కు మౌలిక వసతులు కల్పించాలని ఆ కాలనీ వాసులు సీపీఎం ఆధ్వర్యంలో శనివారం ధర్నా కార్యక్రమం 10వ రోజుకు చేరుకుంది. నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ 2008లో పేదలకు స్థలాలు ఇచ్చారు. కానీ వసతులు కల్పించకుండా వదిలేశారని అయినా కూడా పేద ప్రజలు దాదాపుగా రూ.2లక్షలు ఖర్చు చేసి బేస్‌మెంట్ వేసుకున్నారు. అయితే మౌలిక వసతులు కల్పించకపోవడం వల్ల అక్కడ వేసుకున్న బేస్ మట్టాలు శిథిలావస్థకు చేరాయి. ఈ రకంగా అధికారులు పట్టించుకోకపోతే సోమవారం ఎమ్మార్వో కార్యాలయానికి తాళాలు వేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో లత, పద్మావతి, సుహాసిని, హసీనా, అయ్యవార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల జీవితాలు అంధకారం చేసిన సీఎం జగన్

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



సీఎం జగన్ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి నిరుద్యోగుల జీవితాలు అంధకారం చేశారని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు తెలిపారు. కడప లోని తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రెహమాన్ కార్యా లయంలో బాలదాసు విలేకరులతో మాట్లాడారు. ప్రతి నెలా 1వ తేదీన ఉద్యోగులకు నెల జీతాలు చెల్లించే వారని జగన్ సీఎం అయ్యాక జీతాలు చెల్లించక ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం కావాలని వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్ 39వ డివిజన్ నాయకులు ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఉగ్రవాది జగన్

### – తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



కడప నగరంలోని హరి టవర్స్‌లో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్థిక ఉగ్రవాది జగన్ అని ఆయన నాలుగున్నర సంవత్సర కాలంలో తేటతెల్లమైందన్నారు. రాష్ట్రంలో యథేచ్ఛగా వ్యవస్థల విధ్వంసంతో రాజ్యాంగం ఉల్లంఘన చేస్తున్నారని రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్నారన్నారు. తెదేపా పాలనలో రాష్ట్రంలో సుభిక్షంగా ఉండేదని జగన్ పాలనలో గంజాయి రాజ్యమేలు తోంద న్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన, టీడీపీ కూటమి విజయవం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్, జిల్లా బలిజ సంఘం అధ్యక్షులు గోపిశెట్టి నాగరాజు, కడప పార్లమెంటు టీడీపీ సోషల్ మీడియా ఉపాధ్యక్షులు గంధం ప్రసాద్, సీనియర్ టీడీపీ నేతలు మిరియాల ఈశ్వరయ్య, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ ఖాసీం, పార్లమెంట్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అమీర్‌లు పాల్గొన్నారు.

## విద్యాసాగర్‌లో రోబోటిక్ హాస్పిటల్

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



రాయలసీమలో ప్రథమంగా అత్యాధునిక ప్రపంచ స్థాయి రోబోటిక్ టెక్నాల జీని మోకాలు, తుంటి కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సల కోసం విద్యాసాగర్ హాస్పిటల్ కడప వారు పరియం చేశారు. అమెరికాకు చెందిన స్మిత్ అండ్ నెవ్యూ కంపెనీకి చెందిన సీసీఆర్ఐ రోబెటిక్ సిస్టంను కొన్ని రోజులుగా ఉపయోగించి శనివారం విలేకరులకు రోబో పరికరాన్ని చూపించి వాటి పని తీరును వివరించారు. రోబెటిక్ టెక్నాలజీ ద్వారా మోకీలు శస్త్ర చికిత్స చేయించుకున్న ప్లేస్‌మెంట్స్ తమ సంతృప్తిని సంతోషాన్ని తెలిపారు. డా.సి.విద్యా సాగర్‌రెడ్డి మాట్లాడుతూ రోబోటిక్ టెక్నాలజీ ద్వారా వంద శాతం ఖచ్చితత్వం, త్వరితగతిన రికవరీ, తక్కువ నొప్పి, దీర్ఘకాలిక మన్నిక వంటి ఉపయోగాలుం టాయన్నారు. హాస్పిటల్ గత 15 సంవత్సరాలుగా కడప జిల్లా పరిసర ప్రాంతాల వాసులకు వేలాది మోకాలు తుంటి కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించామన్నారు. విద్యాసాగర్ హాస్పిటల్‌లో నిష్ణాతులైన వైద్య బృందం, 5800లకు పైగా మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సలు చేసిన అనుభవం ఇంపోర్టెడ్ మోకీలు పరికరాలు, లామినార్, ఎయిర్ ఫ్లో థియేటర్లు, అత్యాధునిక సదుపాయాలతో 50 పడకల ఆర్థోపెడిక్ హాస్పిటల్ దీనికి తోడు అత్యాధునిక రోబోటిక్ టెక్నాలజీ జతపరచడం ద్వారా వంద శాతం మెరుగైన ఫలితాలను పొందగలరని వివరించారు. కార్యక్రమంలో డా.సి.విద్యా సాగర్‌రెడ్డి, డా.ఎన్.లక్ష్మిలు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్స్ మాటున దోపిడీ

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



జిల్లాలో ఇంటర్ ప్రాక్టికల్స్ పేరుతో విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రగతి శీల పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఆర్ఐఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ ఈ నెల 5వ తేదీ నుంచి 11 వరకు జనరల్ విద్యార్థుల జిల్లాలో ప్రధానంగా కడప నగరం, పులివెందుల, బద్వేలు, పోరు మామిళ్ల, మైదుకూరు, జమ్మలమడుగు ప్రాంతాల్లోని కార్పొరేట్ జూనియర్ కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని విద్యార్థులకు మాయ మాటలు చెబుతూ ప్రాక్టికల్స్ చేసే సమయంలో ఇక్కడికి లెక్చరర్స్ వస్తారు వారికి అని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని ఒక్కొక్క విద్యార్థి నుంచి రూ.1500 నుంచి రూ.2వేల వరకు డబ్బులు వసూలు చేస్తు న్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర ఉపాధ్య క్షుడు అల్లాబషా, పీడీఎస్‌యూ నగర నాయకులు నవీన్ పాల్గొన్నారు.

## మర్యాద పురుషోత్తముడు శ్రీరాముడు

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



సమస్త మానవాళికి శ్రీరామ చంద్రుడు ఆదర్శ ప్రాయుడని హింద ధర్మ ప్రార్థనా దేవాలయాల సంస్థ జాతీయ గౌరవ ఛైర్మన్ పసుపులేటి శంకర్ అన్నారు. పాత కడప లోని శ్రీసీతారామాలయ దేవస్థానాన్ని సందర్శించారు. పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామాయణానికి వారసులమన్నారు. సనాతన ధర్మాన్ని మరింతగా ఆచరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మైదు కూరు స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వరప్రసాద్, పురవాస్తు శాఖ విశ్రాంతి ఉద్యోగి రామాంజనేయులు, సమస్త జాతీయ ఛైర్మన్ సోము కళానిధి రెడ్డి, జన రల్ సెక్రటరీ జనార్దన్ శ్రేష్ఠి, సంయుక్త కార్యదర్శి సూర్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

## ఉర్దూ ఉన్నత పాఠశాలకు మంజూరైన నిధులు విడుదల చేయాలి

బద్వేలు రూరల్, ఫిబ్రవరి 3(ప్రభాతవార్త ):



పట్టణంలోని ఉర్దూ పాఠశాలకు నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఆవాజ్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సత్తార్, అన్వర్ బాషలు డిమాండ్ చేశారు. శనివారం ఆవాజ్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిధులు విడుదల చేయకపోవడంతో ఉర్దూ పాఠశాల నిధులు ఆగిపోయాయని దీంతో విద్యార్థులకు తీవ్ర అసౌకర్యాల నడుమ విద్యను కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం వారు తక్షణమే ఉర్దూ ఉన్నత పాఠశాలకు నిధులను విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు మాబుతారా, బద్వేలు ఆవాజ్ నాయకులు మస్తానయ్య, ఖాజా గౌస్, కమాల్ బాష, కేబి.రసూల్, అబ్దుల్ రహీం, సలీం, హఫీజ్ పాల్గొన్నారు.

## డబల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



ప్రతి ఇంటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా వల్లూరు గ్రామంలో బీజేపీ నాయకులు పర్యటించడం జరిగింది. బీజేపీ చేసిన అభివృద్ధిని గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరించారు. బీజేపీ కమలా పురం అసెంబ్లీ కన్వీనర్ గుత్తిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, కోకన్వీనర్ భరత్‌రెడ్డి మాట్లాడుతూ డబల్ ఇంజిన్ సర్కారు వల్లనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాంప్రసాద్‌రెడ్డి, చెన్నూరు మండలం అధ్యక్షులు భాస్కర్, ప్రతాప్, సి.కె.దిన్నె వల్లూరు మండలాల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ

పులివెందుల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వదిలింది మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ అని టీడీపీ సింహాద్రిపురం మండల కన్వీనరు, బీటెక్ రవి సోదరుడు మారెడ్డి జోగిరెడ్డి అన్నారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని టీడీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 50వేలకు పైగా ఖాళీలుంటే 6వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని వంచించడమే అన్నారు. ఎన్నికలకు దృష్టిలో పెట్టుకునే జగన్‌రెడ్డి డీఎస్సీ పేరుతో కొత్త డ్రామాకు తెర తీసి, నిరుద్యోగుల్ని మరోసారి వంచించడానికి సిద్ధమయ్యారన్నారు. ప్రతి ఏడాది జనవరి 1న జాబ్ క్యాలెండరు విడుదల చేస్తానని నాలుగున్నరేళ్లు జగన్ చేసింది ఏమీ లేదని, కేవలం తాడేపల్లికే పరిమితం అయ్యారన్నారు. రాష్ట్రంలో 50892 ఉపాధ్యాయుల పోస్టుల ఖాళీలను కేంద్రం గుర్తిస్తే జగనరెడ్డి కేవలం 6100 పోస్టులకు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నా రన్నారు. ఎన్నికల హామీల్లో భాగ ంగా చేసిన ఏటా మెగా డీఎస్సీ.. జాబ్ క్యాలెండరు 2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఏమయ్యాయో సీఎం జగన్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1745మంది యువత బలవన్మరణాలకు కారణం అయ్యారన్నారు.

**ముఖ్యమంత్రి సభ కోసం పరీక్ష వాయిదా దారుణం**

సీఎం జగన్ సభ కోసం ఇంటర్మీడియట్ విద్యార్థుల పరీక్షను వాయిదా వేయడం దారుణం అని టీడీపీ జిల్లా కార్యదర్శి గడ్డం అమర్‌నాథ్ అన్నారు. విద్యార్థులకు సీఎం జగన్ మామ కాదు.. సైకో మామ అన్నారు. జనాలను తరలించేందుకు బస్సులు కావాలనే ఉద్దేశంతో పరీక్షను వాయదా వేయడమంటే విద్యా వ్యవస్థలో ప్రమాద ఘంటికలకు సూచికలు అన్నారు. సభకోసం 5లక్షల మంది విద్యార్థుల పరీక్షలు వాయిదా వేయకూడదన్న విషయం ఈ ఫస్ట్‌క్లాస్ స్టూడెంట్‌కు తెలియక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో సింహాద్రిపురం మండలంలోని లోమడ నాయకుడు ప్రసాద్‌రెడ్డి, పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆకలి తీర్చడమే బిజెపి లక్ష్యం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగోతు రమేష్ నాయుడు

సిద్ధవటం,ఫిబ్రవరి 03,ప్రభాతవార్త:



నిరుపేదల ఆకలీ తీర్చడమే బిజెపి లక్ష్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగోతు రమేష్ నాయుడు పేర్కొన్నారు మండల కేంద్రమైన సిద్ధవటం బస్టాండ్ కూడలిలో శనివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పేదలకు మొబైల్ వాహనం ద్వారా ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రాజంపేట నియోజకవర్గ స్థాయిలో అన్ని మండలాల్లో పేదల ఆకలి తీర్చే విధంగా అన్నదాన మొబైల్ క్యాంటీన్ పెట్ట డం జరిగిందన్నారు ప్రధాని మోడీ నాయకత్వంలో అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో పేదవాడు కడుపునిండా తినే పరిస్థితి లేదని నిత్యవసర వస్తువులు విపరీతంగా ధరలు పెరిగిపోయాయని రాబోయే ఎన్నికలలో బిజెపి ఆంధ్రప్రదేశ్ నందు అధికారంలోకి వస్తే ప్రజలకు అన్ని విధాలా న్యాయం జరుగుతుందన్నారు కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు కమాల కర్, లక్ష్మీనరసింహస్వామి గోశాల ట్రస్ట్ చైర్మన్ వెంకట నరసింహస్వామి ఒంటిమిట్ట మండల అధ్యక్షులు శివరాజు బాలరాజు పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సరం, 5వ తరగతికి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

కమలాపురం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయంలో 2024- 25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు బాలురు బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ తులశమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభ్యర్థి తల్లిదండ్రుల, సంరక్షకుల సంవత్సర ఆదాయం రూ.10 లక్షలకు మంచి ఉండరాదన్నారు. రిజిస్ట్రేషన్లు అన్ని గురుకుల విద్యాల యాల్లో ఎస్సీ 75శాతం, బీసీసీ-12, ఎస్టీ 6 శాతం ఇతరులకు 2% సీట్లు కేటా యిం చడం జరిగిందన్నారు. మార్చి 10వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు తమ కళాశాలలో సంప్రదించవచ్చన్నారు.

## తహశీల్దారు మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌లో శుక్ర వారం హత్యగాబడ్డ తహశీల్దారుకు మద్దతుగా ఆయనను హత్య చేసిన వారిని వెంటనే శిక్షిం చాలని రైల్వేకోడూరు తహశీల్దారు కార్యాలయ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. దోషులను శిక్షించాలని వారు నినాదాలు చేశారు. మరోసారి ఇటువంటి సంఘ టనలు జరగకుండా పూర్తిస్థాయిలో పోలీసులు కఠినచర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిటి అమరేశ్వరి, ఆర్ఐ రాజశేఖర్, విఆర్ఒలు నిరంజన్, చాన్ బాషా, సృజినితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ సేవలు అభినందనీయం

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



ఆంధ్రా బ్యాంక్ మేనేజర్ సేవలు అభినందనీయం మానవతా కేంద్ర కమిటీ డైరెక్టర్ ప్రసాద్ యాదవ్, ఏఎస్.బాల సుబ్రమణ్యం పేర్కొన్నారు. శనివారం స్థానిక ఏపీ జీబీలో పని చేస్తున్న మేనేజర్ వెంకటేష్ నెల్లూరు చీఫ్ మేనేజర్‌గా బదిలీపై వెళ్తున్న ఆయనకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లె గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఇక్కడ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి బ్యాంక్ అభివృద్ధికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ చంద్రమౌళి, క్యాషియర్ దేవానంద్, సిబ్బంది సాయి రెడ్డి, మానవతా జిల్లా కార్యదర్శి శివయ్య, జోనల్ కన్వీనర్ కృష్ణ, చైతన్య రెడ్డి, జిల్లా సభ్యులు రామాంజనేయులు, అధ్యక్షులు వీవీ రమణారావు, కోశాధికారి రవి కుమార్, విశ్వభారతి హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు రఘునాథరాజు, రవి, గంగరాజు, దొరబాబు, బాషా, ఏలియా, వెంకటరమణ, ధను, సిబ్బంది దేవేంద్ర, సాయి పాల్గొన్నారు.

## అన్నదానం కొనసాగిస్తున్న చల్లా రాజగోపాల్ యాదవ్

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త



సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీ కృష్ణాలయ యాదవ సేవా కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ అన్నదాన కార్య క్రమాన్ని కొన సాగిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా అన్నదాన కార్యక్రమానికి ప్రతి శనివారం విశేషాలు పొందుతోందని పాల్గొన్న ప్రతి ఒక్కరూ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 800మందికి భోజన సదుపాయం కల్పించారు. ప్రతి శనివారం పేదలకు ఆకలి తీరుస్తున్న చల్లా రాజగోపాల్ అభినందనీయుడని అన్నాదాన కార్య క్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు కొనిఆడారు. భవిశ్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేలా శక్తిని ప్రసాదించాలని వారు ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాసులు యాదవ్, నాయి బ్రాహ్మణ నాయకులు శ్రీనివాసులు, సీతంపల్లె రమణ, బోడెం ప్రసాద్, శివ, నల్లం రవిశంకర్, యేసునాథరెడ్డి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో వరద

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం దొరసానిపల్లె గ్రామంలో శనివారం నిర్వహించిన బాబు ష్యూరిటి భవిష్య త్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి, యువనాయకులు నంద్యాల కొండారెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మేని ఫెస్టోని ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, తేదేపా కడప పార్లమెంట్ సెక్రటరీ సిద్ధారెడ్డి, నాగమునిరెడ్డి, తేదేపా మాజీ పట్టణ అధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పాతకోట భాస్కర్‌రెడ్డి, స్థానిక నాయకులు మాడెం సుధాకర్ రెడ్డి, వరద సుధాకర్, శీపాల శివ, సింగరయ్య, వరద ఆంజనేయులు, ఎంకలా సుధాకర్‌రెడ్డి, చెంద్రాయుడు, సుబ్బరాయుడు, గుర్రం వెంకటసుబ్బయ్య, కొప్పు రమేష్, బోనం గురివిరెడ్డి, వద్ది బాలుడు, లక్ష్మిపేట గురివిరెడ్డి, మార్తల గురివిరెడ్డి, అర్కట వేముల కృష్ణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శెట్టిపల్లె భాస్కర్‌రెడ్డి, సరసింహులు, బద్వేలి రవీంద్రారెడ్డి, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా కేంద్ర ప్రభుత్వ పథకాలు

### బిజెపి జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషన్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త




దేశంలో మహిళల ఆర్థిక అభివృద్ధి స్వావలంబన దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడి ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రతి మహిళ సద్విని యోగం చేసు కోవాలని జిల్లా బిజెపి అధ్యక్షులు వంగల శశిభూషన్ రెడ్డి పేర్కొన్నా రు. శనివారం బిజెపి నియోజికవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక బిజెపి కార్యాలయంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలోని సామాన్య ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ప్రయోజనాలను మహిళలకు వివరించారు. ఎవరి ప్రమేయం లేకుండా ప్రజలే నేరుగా ఆన్‌లైన్ ద్వారా ఈ పథకం ధరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. తాము ధరఖాస్తు చేస్తామని ప్రభుత్వ ఉద్యోగులు కానీ, రాజకీయ నాయకులు కానీ, వాలంటీర్లు కాని ప్రలోభపెడితే నమ్మి మోసపోవద్దని తెలిపారు. ధరఖాస్తు పరిశీలన అనంతరం ఉచిత శిక్షణతో పాటు శిక్షణా కాలంలో 500 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తారన్నారు. బిజెపి కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్యాస్ కనెక్షన్ లేని వాళ్ళు ధరఖాస్తు చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం ఉచితంగా గ్యాస్‌స్టవ్‌తో పాటు కనెక్షన్ మంజూరు చేస్తారన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర మహిళా నేతలు సివి జయలక్ష్మి, బిజెపి పట్టణ అధ్యక్షులు నరేంద్రరావు, జిల్లా కార్యదర్శి పి.సుబ్రమణ్యం, బిజెపి నాయకులు శరత్‌బాబు, వద్ది సుబ్బయ్య, మహిళా మోర్చా సుప్రజా పాల్గొన్నారు.

## పందులు దొంగలింపుపై కేసు నమోదు

ముద్దనూరు, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త



పందులు దొంగలించిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మైనుద్దీన్ శనివారం తెలి పారు. ఎస్ఐ వివరాల మేరకు ముద్దనూరు గ్రామంలో ఉండే దేరా సుబ్బమ్మ పందులు పెంపకంతో జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఆమెకు సంబంధించిన 50పందులు గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం నాడు దొంగలించినట్లు బాధితురాలు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి నట్లు ఎస్ఐ మైనుద్దీన్ వెల్లడించారు.

## బలోపేతం దిశగా భారతీయ జనతా పార్టీ

మైదుకూరు పిబ్రవరి 3, ప్రభాత వార్త



భారతీయ జనతా పార్టీని అన్ని విధాల బలోపేతానికి రాష్ట్ర నాయకత్వం అనేక సూచనలు చేసిందని మాచనూరు సుబ్బరాయుడు తెలిపారు. మైదుకూరు బిజెపి పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.ఆయన ఆదేశాలతో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని పిబ్రవరి 9, 10, 11 తేదీలలో గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించాలని తలపెట్టామన్నారు. పలు కార్యక్రమాల చేపట్టడం ద్వారా ప్రజలతో మమేకం కావడంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యాక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవమ్మ, మండల అద్యక్షులు రామక్రిష్ణ, రమణ, శంకర్, ఖాజీపేట మండల అధ్యక్షులు అజయ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు అనాధ మృతదేహాలకు అంత్యక్రియలు

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త



స్థానిక పెద్ద గుంత దగ్గర సంజీవ్‌నగర్‌కు చెందిన కొమ్మా రంగమ్మ(73)అనే వృద్ధురాలు అనారోగ్యంతో మరణించగా అంత్యక్రియలు చేయడానికి ఎవరు ముందుకు రాలేదు. గవర్నమెంట్ హాస్పిటల్ నందు రఫి అనే అనాధ వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందారు. వీని విషయమై ప్రకా ష్ ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఛైర్మెన్ మోరె లక్ష్మన్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శనివారం హిందే స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సీఈఓ మల్లికార్జున, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, చంద్ర, ముని, భాస్కర్(కానిస్టేబుల్), కృప అగ్ని షారున్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకట లక్షుమ్మ, సుమన్‌బాబు, సురేష్ పాల్గొన్నారు.

## నేడు ఉచిత రక్తనాళాల వైద్యశిబిరం

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త

మన ప్రజా సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్జీఓ హోం పక్కన ఉన్న సైదాగారి వీధిలోని మన ప్రజాసేవా సమితి కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నేడు ఉచిత రక్తనాళాల వైద్య శిబిరము నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు అయూబ్‌ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉబ్బి మెలికలు తిరిగిన నరాలు, సాలె పురుగు లాంటి(స్పైడర్) నరాలు, కాలు లేదా పాదంలో వాపు, సిరపుండు, కాళ్లలో రక్త సరఫరా లేకపోవడం, తలకు రక్త సరఫరా లేకపోవడం, నొప్పి రావడం, రక్త నాళాలు కనిపిం చడం, నయం కాని పుండు వంటి వ్యాధి లక్షణాలు వుంటే వెంటనే మన ప్రజా సేవా సమితి కార్యాలయంలో అందుబాటులో ఉన్న వాస్క్యులర్ సర్జన్‌ను సంప్రదించాలన్నారు. స్పెషలిస్ట్ డాక్టర్‌లచే నిర్వహించబడే ఈ సదావకాశాన్ని అందరు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. వారికోస్ సర్జరి, డయాలసిస్ కోసం ఏవీ ఫిస్టులా వైద్య శిబిరం. ఉచిత రక్త నాళాల సర్జన్ కన్సల్టేషన్ రూ.4500 విలువైన వైద్య పరీక్షలు ఉచితం అని తెలిపారు.

## నిరసన ర్యాలీ కార్యక్రమంలో భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



క్రిస్టియన్, మైనార్టీల సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం అమలు చేయలేక రద్దు చేసినందుకు జమ్మలమడుగు తెదేపా కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీని జమ్మలమడుగు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మైనార్టీలపై దాడులు అధిక మయ్యాయన్నారు. అన్నీ ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయ మన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, దేవ గుడి యూత్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు స్వామిదాస్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఉపాధ్యక్షుడు చదిపిరాళ్ల రమేష్‌రెడ్డి, ఫిలిప్, సంతోష్, జయచంద్ర, మద్దిలేటి, శంకర్, నాగరాజు, పుల్లన్న, చెన్నయ్య, ఇమ్మానియేల్, రాజు, రుద్రప్ప, సురేష్, రాజ్‌కుమార్, భాస్కర్, ప్రభాకర్, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు, తెదేపా నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెదేపాతోనే అభివృద్ధి

దువ్వూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం తెదేపాతోనే సాధ్యమని మైదు కూరు టీడీపీ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. శనివారం దువ్వూరు మండలంలోని చిన్న బాక రాపురం, మూడిండ్లపలెన్ల, రామ్ సాయినగర్ గ్రామాల్లో బాబు ష్యూ రిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ మహాశక్తి పథకాలు ఇంటింటికి వెళ్లి వివరించారు. బాబు ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలోని ఆరు అంశాలు వివరించారు. కుటుంబానికి 3 సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, రైతులకు సంవ త్సరానికి రూ.20వేలు తదితర పథకాలు వివరించారు. వైసీపీ పాలనలో అన్ని రంగాలు విఫలమయ్యాయని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధికి తెదేపాను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు వెంకట రమణా రెడ్డి, సంజీవ్‌రెడ్డి, రాంబాబు, కాంతారావు, వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## 6వ తేదీన అసెంబ్లీ ముట్టడి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



ఏపీ పంచాయతీ సంఘం సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 6వ తేదీన నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో సర్పంచులు పాల్గొని విజయవంతం చేయాలని ఏపీ పంచాయతీరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి తెలిపారు. కడప నగరంలోని వైఎస్ఆర్ స్మారక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీల్లో నిధుల సమస్యల కారణంగా ప్రజా ప్రతినిధులతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర సీఎం జగన్ పంచాయతీరాజ్ వ్యవస్థను విచ్ఛిన్నం చేశారని ఆయన కేంద్ర నిధులను కూడా దారి మళ్లించారని ఆరోపించారు. ఇప్పటి వరకు ఎలాంటి నిధులు విడుదల చేయకపోగా తమ నిధులను పక్కదారి పట్టించడం తగదన్నారు. 15వ గ్రాంట్ కింద కొంత నిధులను కేటాయించినప్పటికి అందుకు సంబంధించిన అనేక నిబంధనలను పెట్టడం దారుణమన్నారు. కార్యక్రమంలో కడప జిల్లా సర్పంచుల జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సర్పంచ్ ఎల్లారెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ బదిలీ

దువ్వూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



దువ్వూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్‌గా పని చేస్తున్న చైతన్యరాయ్‌లు అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అనంతపురం జిల్లాలో పని చేస్తున్న ఎన్.హరికృష్ణను నియమించారు. ఆయన శనివారం దువ్వూరు కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టారు.

## 5వ తేదిన తల నీలాల వేలంపాట

బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి3 (ప్రభాతవార్త ):

బద్వేలు మండల పరిధిలోని లంకమలలో వెలసిన శ్రీ రామలింగేశ్వర దేవస్థానం, గోపవరం మండలం ఓబుళం గ్రామం మల్లెంకొండలో వెలసిన శ్రీమల్లెంకొండేశ్వరస్వామి దేవస్థానం నందు మహాశివరాత్రిని పురస్కరించుకుని తల నీలాలకు సంబంధించి ఈ నెల 5వ తేది సోమవారం వేలంపాటను నిర్వహించనన్నట్లు దేవాదాయశాఖ ఈవో సి.శివయ్య శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. పట్టణంలోని నెల్లూరురోడ్లు శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం 10 గంటలకు మల్లెం కొండేశ్వర స్వామి తల నీళాల వేలంపాట, అదే రోజు సాయంత్రం 3 గంటలకు లంక మలేశ్వర స్వామి దేవస్థానం వేలంపాట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేలంపాటలో తలనీలాలు పోగుచేసుకునేహక్కుదారులు మార్చి 7వ తేదిలోపల రూ.25వేలను, టెంకాయల విక్రయించుకునేవారు రూ.10వేలు మార్చి 9వ తేది లోపు డిపాజిట్ చెల్లించాలన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలకు 9581801858 నంబరును సంప్రదించాలన్నారు.

## కలికిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఆర్.మోహన్

**కలికిరి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**



కలికిరి పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఆర్. మోహన్‌ను జిల్లా రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు నియమిం చారు. దీంతో శ నివారం కలికిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా మోహన్ బాధ్యతలు చేపట్టారు. కలికిరి పీఎస్ అప్‌గ్రేడ్ కావ డంతో అనంతపురం జిల్లాలో సీఐగా విధులు నిర్వహి స్తున్న మోహన్‌ను కలికిరి సీఐగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలికిరి సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం

**కలికిరి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**



మండలంలోని మర్రి కుంటపల్లె పంచాయతీలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అధ్యక్షతన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతమైంది. ఈ కా ర్యక్రమం కలికిరి మండలం ఇన్‌ఛార్జి ఎంపీడీవో పరశు రాం పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఎంపీడీవో పరశురాం మాట్లాడుతూ రాష్ట్రంలో అనారోగ్యంతో ప్రజలు బాధపడకూడదని వారిని ఆరోగ్య వంతులుగా చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. మొదటి విడత లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అధిక సంఖ్యలో రోగులకు చికిత్సలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. 2వ విడతలో కూడా జబ్బులతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం నుంచి మెరుగైన వైద్య సేవ లు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి పంచాయతీలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై చికిత్సలు చేయించుకొని ఉచితంగా మందులు పొందారు. ఈ కార్యక్రమంలో కలికిరి ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా.వై.పవన్‌కుమార్, కలికిరి మండలం కోఆర్డినేటర్ శంకర్, మేడికుర్తి వైద్యాధికారులు డా.చిన్నరెడ్డప్ప, డా.కావ్యగంధ, పీలేరు ఆసుపత్రి వైద్యులు డా.జుబేద్, నాయకులు బాబురెడ్డి, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, పంచాయతీ వార్డుమెంబర్లు, హెల్త్ సూపర్‌వైజర్ హేమలత, ఏఎన్ఎంలు, సీహె చ్‌ఓ ఇందిరాదేవి, ఫార్మాసిస్ట్ భారతి ల్యాబ్‌టెక్నీషియన్ సందీప్, ఏఎన్ఎంలు రమాదేవి, జయంతి, ఎంఎల్‌హెచ్‌పీలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త బుట్టలు సద్వినియోగం చేసుకోండి

– ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఆనంద్‌కుమార్

**తంబళ్లపల్లె, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలం లోని సర్పంచులు పారిశుద్ధ్యం నిర్మూలనకు ప్రభుత్వం పంపిణీ చేసిన చెత్త బుట్ట లు ప్రజలు సద్వినియోగం చేసుకునేలా సర్పంచులు కృషి చేయాలని ఇన్‌చార్జి ఎంపీడీవో ఆనంద్‌కుమార్ సూచించారు. శనివారం మండలంలోని పలువురు సర్పంచులకు ఎంపీపీ అనసూ య నారాయణరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో చెత్తబుట్టలు పంపిణీ చేశారు. ఈ చెత్తబుట్టల ద్వారా తడి, పొడి చెత్తను వేరు చేసి స్థానికంగా గల గ్రీన్‌అంబాసిడర్లకు అందించి నిల్వ కేంద్రాలకు తరలించేలా కార్యదర్శులు చర్యలు చేపట్టాలని ప్రతి ఇంటికి రెండు చెత్తబుట్టలు పంపిణీ చేస్తు న్నట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో సూచించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మండల సర్పంచులు,

## రైలుకిందపడి యువకుడు బలవన్మరణం

– ఆన్‌లైన్ గేమ్‌తో లక్షలు పోగొట్టుకొని ఆత్మహత్య

– మృతుడు మదనపల్లె వాసిగా గుర్తింపు

**మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**



స్థానికంగా ఉన్న మహేంద్ర ఫైనాన్స్‌లో పనిచేస్తున్న ఓ యువకుడు ఆన్‌లైన్‌లో గేమ్‌లో లక్షలు పోగొట్టుకొన్నాడు. చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర మనస్థాపం చెంది జీవితంపై విరక్తితో రైలు కిందపడి బలవన్మరణం చెందాడు. కలికిరి సమీపంలో జరిగిన విషాదకర ఘటనకుసంబంధించి మృతుని కుటుంబ సభ్యులు, కదిరిపోలీసులు తెలిపిన వివరాల మేరకు మదనపల్లె మండలం కొండామర్రిపల్లె పంచాయితీ, ఇసుకనూతనపల్లె పిఎన్ఆర్ కాలనీలో కాపురం ఉంటున్న పెద్దారెడ్డి కుమారుడు సోమశేఖర్‌రెడ్డి(25) స్థానికంగా ఉన్న మహేంద్ర కంపెనీలో పనిచేసేవాడు. ఈ క్రమంలో ఆన్‌లైన్‌లో గేమ్స్‌లు ఆడి సుమారు లక్షలు పోగొట్టుకొన్నాడు. వాటిని తీర్చలేక పోవడంతో అప్పులోల్ల వేదింపులుతో తాళలేక కలికిరి వద్ద రైలుకిందపడి ఆత్మహత్య చేసుకొన్నాడు. శనివారం ఉదయం స్థానికులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకొన్న కదిరి రైల్వే హెచ్‌సి బాషా మృతదేహాన్ని పరిశీలించి మృతుని కుటుంబీకులకు సమాచారం అందించారు. మృతుని తండ్రి పెద్దారెడ్డి ఫిర్యాదు మేర కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చెక్‌పోస్టులో తనిఖీలు ముమ్మరం

ఏఎస్‌పి రాజ్‌కమల్

**రామసముద్రం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**



జిల్లా అడిషనల్ ఏ ఎస్‌పి రాజ్‌కమల్ రామస ముద్రం మండల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సం దర్శించి అనంతరం కర్నాటక బార్డర్‌లో ఉన్న చెక్ పోస్టును ఆకస్మికంగా తని ఖీ చేశారు. ఈస ందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న వేళ కర్నాటక నుంచి అక్రమ మద్యం, డబ్బు, మద్యం రవాణా, ఇతర కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించి నిఘాను పెంచుతామని తెలిపారు. ఈ తనిఖీల్లో స్థానిక ఎస్ఐ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మదనపల్లె రూరల్ సిఐగా సద్గురుడు

**మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**



మదనపల్లె రూరల్ సర్కిల్ సిఐగా సద్గురుడు శనివారం బాధ్యతలు స్వీ కరించారు. శివాంజనేయులు బదిలీపై కర్నూల్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో అనంతపురం జిల్లా నమ్ముల పూల కుంటలో ఎస్ఐగా పనిచేస్తున్న యు.స ద్గురుడు సిఐ ప్రమోషన్‌పై మదనపల్లె రూరల్ సిఐగా వచ్చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రజల సమ స్యల పరిష్కరించడే తన లక్ష్యమని తెలిపారు. సిబ్బంది సహకారంతో పనిచేస్తానని తెలిపారు.

## సురేంద్రనాథ్ సేవలు చిరస్మరణీయం

– ఎంఈవో త్యాగరాజు

**తంబళ్లపల్లె, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండల ఎంపీడీవో సురేంద్రనాథ్ మం డల అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎంఈవో త్యాగరాజు కొనియాడారు. శనివారం ఎంపీడీవో సురేంద్ర నాథ్ ఎన్నికల నియమావళి లో భాగంగా రాయచోటికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ అనసూ య నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో సురేం ద్రనాథ్‌ను మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించా రు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గతంలో ఏ ఎంపీడీవో చేయని అభి వృద్ధి సురేంద్రనాథ్ చేయడంతో పాటు ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వ యంతో ప్రజాపిత కార్యక్రమాలను విజయవంతం చేసిన ఘనత ఆయనకే దక్కిన ట్లు చెప్పారు. ఎంపీడీవో సురేంద్రనాథ్ మాట్లాడుతూ తంబళ్లపల్లె అభివృద్ధికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఇచ్చిన సహకారంతోనే ఈ అభివృద్ధి సాధ్యమైందని వారి సహకారం మరువలేనిదని వారు చూపిస్తున్న ఆదరణతో ఎన్నికల అనంతరం తిరిగి ఇక్కడికి రావాలని ఉం దని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఆనంద్‌కుమార్, వైస్ ఎంపీపీ కోటిరెడ్డి, సర్పంచ్ మైనుద్దీన్, ఆర్‌బీకే ఛైర్మన్ రెడ్డి మల్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఏపీవో అంజనప్ప, ఏఈవో అశోక్, ఇన్‌ఛార్జి, ఈవోఆర్‌డీ రాజశేఖర్ నాయక్, కార్యదర్శుల సంఘం నాయకుడు నరసింహులు, బీసీ నాయకుడు రామ్మూర్తి, కార్యాలయ సిబ్బంది బాలకృష్ణ నాయక్, వివేకానం ద, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలో బెడ్ల ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

**మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**



మదనపల్లె మెడికల్ కళా శాలలో శిక్షణ కోసం రోగులకు బెడ్ల ఏర్పాటుకు మెడికల్ కళా శాల ప్రిన్సిపాల్ జమున, ఎం ఎస్.రాజు, ఆర్ఎంఓ ప్రసాద్ రాజు శనివారం పరిశీలించా రు. జిల్లా ఆసుపత్రి మెడికల్ కళాశాలుగా ఏర్పాటైన ఏడాది కావస్తున్నా తరుణంలో మెడికల్ కళాశాలను నడపడానికి ఆశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే 16మంది హెచ్‌ఓడిలు, 46మంది ప్రొపెసర్లు, ఇతర సిబ్బంది మొత్తం 18విభాగాల్లో కొందమంది ఆసుపత్రి విధుల్లో ఇప్పటికేచేరి రోగులకు మెడికల్ కళాశాలలో వైద్యసేవలు అందిస్తున్నారు.

## డివిజన్‌లో 2.364 హెక్టార్లలో వరిసాగు



వ్యవసాయశాఖ ఏడి దీక్షాకుమారి

**మదనపల్లె, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**

మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లో సాధారణ సాగు 5,249 హెక్టార్లకు గానూ 2,364హెక్టార్లే సాగు అయ్యిందని వ్యవసాయ శాఖ ఏడి దీక్షాకుమారి తెలిపారు. శనివారం వ్యవసా య శాఖ కార్యాలయంలో ఆమె విలేకర్లతో మాట్లాడు తూ వర్షాభావ పరిస్థితుల వల్ల రబీసీజన్‌లో వ్యవసాయసాగు భారీగా తగ్గిందన్నా రు. వరి, మొక్కజొన్న, రాగి, వేరుశెనగ మాత్రమే సాగు చేయడం జరిగిందన్నా రు. తన పరిధిలోకి వచ్చే తంబళ్ళపల్లె, మొలకలచెరువు, పిటిఎం, బి.కొత్తకోట, కురబలకోట, నిమ్మనపల్లె, రామసముద్రం, మదనపల్లె రూరల్ మండలాల్లో రైతు లు పంటసాగు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు వరి 1476హెక్టార్లకు గానూ 179హెక్టార్లు మాత్రమే సాగు చేశారన్నారు. మొక్కజొన్న 297హెక్టార్లు, రాగి 3హెక్టార్లు, ఉలవులు 761హెక్టార్లు, అనుమలు 75హెక్టార్లు, వేరుశెనగ 1003హెక్టార్లు, పొద్దుతిరుగుడు 11హెక్టార్లు, పత్తి 27హెక్టార్లు సాగు అయినట్లు తెలిపారు. 109 ఆర్బీకే కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ సాగుకు సంబంధించి ఆర్బీకేల ద్వారా స్థానిక ఏటల నుంచి సూచనలు, సలహాలు ఇచ్చి అధిక దిగుబడి ఇచ్చే పంటలను రైతుల ద్వారా సాగు చేయించడం జరుగుతుందన్నారు.

## జనసేన, టిడిపిలకే ఉజ్వల భవిష్యత్తు

నియోజకవర్గ నాయకులు రామాంజనేయులు

**మదనపల్లె, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**



వచ్చే ఎన్నికల్లో జనసేన, టిడిపిలే గెలిపొంది అధికారం లోకి రావడం ఖాయమని ని యోజకవర్గ నాయకులు శ్రీరా మ రామాంజనేయులు తెలిపా రు. శనివారం నీరుగట్టువారి పల్లె కదిరిరోడ్డులో 52వ రోజు శ్రీరామరామాంజనేయులు, ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జనసేన, టిడిపిలను ఆదరించాలన్నారు. రెండు పార్టీలు ఉమ్మడిగా కలసి ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మార్పు జరిగితేనే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్‌కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయా లన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిం చాలన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాయిని జగదీష్, నాయకులు దారం హరిప్రసాద్, కె.చంద్రశేఖర్, హర్ష, గంగాధర్, నవాజ్, ఆకులశంకర, మంజుల, జయమ్మ, రెడ్డిరాణి, టిడిపి, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన కమిటి సభ్యులకు సన్మానం



**బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి3 (ప్రభాతవార్త ):**

జిల్లా ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ గా నియమితులైన మార్కె ట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, పబ్లిక్ కమిటీ అండ్ మడియా సెల్ చైర్మన్ గా నియమితులైన వల్లంకొండు వెంకటరమ ణను శనివారం ఫ్రెండ్స్ కమిటి సభ్యులు బ్రహ్మదేవుని యర్రంరెడ్డి ,పెద్ది సుధాకర్, నరసింహా, భూమిరెడ్డి వెంక టేష్, శ్రీనివాసులు, పి.సి.శేఖర్‌లు సన్మానించారు. సాయంత్రం అమ్మ డ్రైవింగ్ స్కూల్ అమ్మ సెల్ పాయింట్ బండారు సురేష్‌బాబు, మంచా నాగార్జున, వర ప్రసాద్, పత్తి హరీష్, మాదపూరి హరి, సాయి, బంటి, అనిత్ లతో పాటు పలువురు శాలువా, పూలమాలలతో పబ్బతి చంద్రశేఖర్, వి.వి. రమణలను సత్కరించి స్వీట్ తినిపించి తమ అభిమానం చాటుకున్నారు. రాబోయే రోజులలో ఇలాంటి పదవులు మరెన్నోఅలంకరించాలని నిరుపేద ఆర్య వైశ్యులకు సహాయ సహకారాలు అందజేస్త వారి సమస్యల పట్ల కృషిచేయాలని కోరారు.

## ఎన్నికల కోఆర్డినేటర్‌గా కడప గిరి

**పీలేరు,ఫిబ్రవరి 03 ప్రభాతవార్తః**

పీలేరు మండల ఎన్నికల కోఆర్డినేటర్‌గా మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కడప గిరిని నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణను అత్యంత పారదర్శకంగా నిర్వహించడానికి కడప గిరిపై బాధ్యతలను ఉంచినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా కడప గిరిధర్ మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతలను తప్పకుం డా నెరవేరుస్తానని కడపగిరి తెలియజేశారు. ఈసందర్భంగా కడపగిరికి పలువురు అభినందనలు తెలిపారు.

## మిట్స్ విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌కు ఎంపిక

**కురబలకోట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**



మదనపల్లె సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీ రింగ్ ఆర్టిఫిసిల్ ఇంటలిజెన్స్ లో చివరి సంవత్సరం చదువు తున్న చరణ్‌తేజ్, హరీష్, కు మార్‌రెడ్డిలు జపాన్‌లోని ఐజు విశ్వవిద్యాలయం ఇంటర్న్‌షిప్ కు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ విద్యార్థులు మూడు నెలల పరిశోదన ఇంటర్న్‌షిప్ కోసం జపాన్‌కు వెళ్ళారన్నారు. ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, డీన్ ఇంటర్‌నేషనల్ డాక్టర్ శ్రీమం తబసు, ఇంటర్‌నేషనల్ సీనియర్ మేనేజర్ విజయలక్ష్మి అభినందించారు.

## నియోజకవర్గ స్థాయిలో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు

**పీలేరు, ఫిబ్రవరి 03 ప్రభాతవార్తః**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ఆడు దాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు శని వారం నిర్వహించారు. వీటి లో కలికిరి సచివాలయం-2 పరిధిలో జరిగిన ఉమెన్సు వాలీబాల్ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు కలికిరి మండలం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ బహుమ తులు ప్రధానం చేశారు. వాలీబాల్ ఉమెన్సు క్రీడా పోటీలకు కెప్టెన్‌గా షబీనా, వైస్ కెప్టన్‌గా పీడీ శంషాద్‌లు వ్యవహరించారు. కోచ్ ఖలీద్ కలికిరి సచివాల యం-2 కి చక్కగా కోచింగ్ ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు అధికారులు బహుమతు లు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆఫీసు అధికారులు, మైనారిటీ యువ నాయకులు వేంపల్లె బాలాజీ, సచివాలయ సెక్రటరీ విజయేంత్ర గెలు పొందిన టీం సభ్యులు పాల్గొన్నారు.

## ఓటర్ల ముసాయిదాను క్షుణ్ణంగా పరిశీలించాలి

క్షేత్రస్థాయిలో వైకాపా ఓటర్లకు అందుబాటులో ఉండాలి

11న అనంతపురంలో జరగనున్న సీఎం సభను విజయవంతం చేయాలి



**పీలేరు, ఫిబ్రవరి 03 ప్రభాతవార్తః**

క్షేత్రస్థాయిలో వైఎస్సార్ సీపీ ఓటర్లకు కార్యకర్తలు అందుబాటులో ఉంటూ వారికి తగిన భరోసా ఇవ్వాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపా రు. శనివారం స్థానిక వీఎస్ఆర్ కళ్యాణమండపంలో మండల స్థాయి వైకాపా నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తూర్పున సూర్యుడు ఉదయించడం ఎంత సత్యమో 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా తిరిగి అదికారంలోకి రావడం అంతే వాస్తవమన్న ధీమా వ్యక్తం చేశారు. కొత్తగా వచ్చిన ఎన్నికల ఓటర్ల జాబితాలు క్షుణ్ణంగా పరిశీలించి వైకాపా ఓటర్లను గుర్తించాల్సిన అవసరం ఉందని చెప్పారు. బూతుల వారిగా ఓటర్లను గుర్తించి తరువాత వారి దారి మళ్లకుండా దష్టి సారించాలని సూచించారు. ఈనెల 11న అనంతపురంలో జరగనున్న సీఎం బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి కూడా అదిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలించి సభను విజయవంతం చేయాలని కోరారు. పీలేరు మండల పరిధిలోని పంచాయతీల క్రమంలో నాయకులతో సమీక్షించారు. ఈ సమావేశంలో పీలేరు మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, జడ్పీటీసీ ఏటి.రత్నశేఖర్‌రెడ్డి, ఎంపీపీ కంభం సతీష్‌కుమార్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ ఎన్‌వి.చలపతి, సర్పంచి జీనత్‌షఫీ, వైకాపా యువనాయకులు జీవి.రాకేష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దండు జగన్‌మోహన్‌రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి హుమయూన్, మహిళానాయకురాలు మహితా ఆనంద్, గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ నాగరాజమ్మ, సింగిల్ విండో ఛైర్మన్ నారే వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పోతిరెడ్డి గిరిధర్‌రెడ్డి, ఎంపీ పీఆర్వో ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## భాజపా అభివృద్ధిని ప్రజలందరికి తెలపడమే మా లక్ష్యం

సాయిలోకేష్

**చిట్వేలి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



ప్రధాని నరేంద్ర మోడి ద్వారా జరిగిన అభివృద్ధిని రాష్ట్ర ప్రజ లకు తెలియజేయడానికి భాజపా పల్లెకు పోదాం కార్యక్రమం మొదలు పెట్టిందని అన్నమయ్యజిల్లా భాజాపా అధ్యక్షులు సాయిలోకేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనతల సురేష్ పేర్కొన్నారు. శనివారం చిట్వేలిలో కార్యకర్తలకు జరిగిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆయన జిల్లా కన్వీనర్ చెంగల్‌రాజుతో కలిసి దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక సమస్యలను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు.కార్యక్ర మంలో బూత్ కమిటీల ద్వారా చేపట్టాలన్నారు. వికసిత్ భారత్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. తొంబరపు సుబ్బరాయుడు, గా దెల శ్రీనివాసులు, కోట శ్రీనివాసులు, మండల కన్వీనర్ బాపూజి, జిల్లా మహిళ మోర్చ కార్యదర్శిని నిర్మల, విస్తారక్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ః**

విద్యార్థులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగా లని మేడం దినేష్ మిత్రబృం దం అన్నారు. పులివెందులలోని వసతిగృహం1లో విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, స్కేలు, త దితర వాటితో కూడిన విద్యాసామాగ్రిని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు దినేష్ ఆధ్వర్యంలో మిత్రబృందం వితరణగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముని, రజని, రమేష్, సుబ్బయ్య, సునీల్, జన, వేణు, ఎన్ఎస్ఆర్ శివ, పవన్, నాగభూ షణం, మధు, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కళాశాల గుర్తింపును రద్దు చేయాలి

ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్

**మదనపల్లె, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**



పట్టణంలోని ఎన్‌జీఆర్ కళా శాలపై చట్టరిత్యా చర్యలు తీసుకో ని గుర్తింపును రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయ కులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా అధ్యక్షులు మాదవ్ ఆధ్వ ర్యంలో సబ్‌కలెక్టర్ ఏటకు కళాశా లపై తీసుకోవాల్సిన చర్యలపై వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌జీఆర్ వకేషనల్ కళాశాలలో సురేష్ అనే విద్యార్థిని ఫీజు విష యంలో కళాశాల యాజమాన్యం వేధింపులకు గురి చేసిందన్నారు. వేధింపులు భరించలేక విద్యార్తి తండ్రి మృతి చెందడం జరిగిందన్నారు. విద్యార్థులపై ఈ వేధింపులకు పాల్పడుతున్న కళాశాలపై చర్యలు తీసుకొని విద్యార్థి సురేష్‌కు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు ఓబులేసు, ఉపాధ్యక్షులు వినయ్ పాల్గొన్నారు.

## సచివాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే

**బ్రహ్మంగారిమఠం,ఫిబ్రవరి 3(ప్రభాతవార్త ):**



మండలంలోని సోమిరెడ్డిపల్లె గ్రామ సచివాలయం-2లో మైదు కూరు శాసనసభ్యులు రిబ్బన్ కట్‌చేసి ప్రారంబించారు. ఈ నూతన సచివాలయం కండక్టర్ అయిన ఎల్లటూరు శివారెడ్డి, వారి మామగారైన స్థలదాత టీపీఎస్‌లు పోచంరెడ్డి సుబ్బిరెడ్డి , ధర్మపత్ని వెంకటసుబ్బమ్మ గార్ల కుమారులు, పెద్ద సుబ్బిరెడ్డి, చిన్న సుబ్బిరెడ్డి, వెంకటరమ ణారెడ్డి, సచివాలయానికి లక రూపాయల విలువ చేసే స్థలం అందజేసి తన దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడు తూ రామారావు మండల వ్యవస్థ, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాలకే సచివాలయ వ్యవస్థ తెచ్చి ప్రతి సచివాయలంలో 12 మందిని నియమించిన ఘనత ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి కే చెందిందని, ప్రతి నెలా 1వ తేదిన సూర్యుడు ఉదయించకముందే అవ్వా, తాతల చేతిలో వాలంటీర్లు రూ.3వేలు చేతి కందిస్తే మా పెద్ద కొడుకు జగన్ పంపించాడని అవ్వా,తాతలు అంటునా ్నరని రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఉచిత విద్యుత్ ప్రకటించినపుడు చంద్రబాబునాయుడు తీగల మీద బట్టలు ఆరేసుకోవడానికే తప్ప అందులో కరెంటు ఉండదని తన అబద్దపు ప్రచారాలు ఎన్ని చేసినా కూడా 2 సార్లు అధికారం చేపట్టిన ఘనత ఒక్క రాజశేఖర్‌రెడ్డికే దక్కిందని తండ్రికి మించిన సంక్షేమ పథకాలు జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో చేపట్టి రూపాయి లంచం తీసుకోకుండా మీ ఇంటి వద్దకే అందిస్తున్నారని రాబోయే సార్వత్రిక ఎని ్నకలలో ఈ ప్రభుత్వంలో పరిపాలన బాగలేకపోతే మాకు ఓటు వేయవద్దని చెప్పే ధైర్యం ఒక్క జగన్‌కే దక్కిందని రానున్న రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలు కావాలంటే ఒక్క జగన్‌కే సాధ్యమని జగన్ మోహన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీస రామగో విందరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, ఎంపీటీసీలు యల్లటూరు ఈశ్వర్‌రెడ్డి, మనోహరాచారి, సర్పంచ్‌లు పెద్దిరెడ్డి ఓబుళరెడ్డి, చెన్న క్రిష్ణారెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ సుబ్బారెడ్డి, మైదుకూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ శంకర్‌రెడ్డి, వైసీపీ మండలాధ్యక్షులు మేకలరత్నకుమార్ యాదవ్, ఎంపీడీవో, డీఈ, అధికారులు సచివాలయ సిబ్బంది, వైసీపీ కార్యకర్తలు

## ఉద్యోగ, ఉపాధ్యాయులకు 20 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి

డెమోక్రటిక్ పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీను

**బద్వేలు,ఫిబ్రవరి 3(ప్రభాతవార్త ):**



డెమోక్రటిక్ పీఆర్‌టీ యూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీను డిమాండ్ చేశారు. పట్ట ణంలోని ఎంవీఎస్ఆర్ జూని యర్ కళాశాలలో జిల్లా అ ధ్యక్షులు మానుగుంట రవిశం కర్ ఆధ్వర్యంలో జిల్లా కార్య వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వం జులై 23 నుంచి వర్తించే విధంగా 12 వ పీఆర్‌సీ ఏర్పాటు చేసిందని, కమిటి రిపోర్టు రావడానికి సమయం ఉన్నందున ప్రభుత్వం తక్షణమే 20 శాతం మధ్యం తర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని మొదట పాఠశాలలో ప్రిన్సిపల్ పోస్టులను కేటాయించడానికి పీజీటీలకు పూర్తిస్థాయి స్కేలు ఇచ్చేందుకు విధి విధానాలు రూపొందించాలని 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ విధానం వర్తింప చేయాలని, ఉన్నత పాఠశాలకు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు స్కూల్‌మెయింటెనెన్స్ గ్రాంటు ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు పైబడిన వారికి , దీర్ఘకాలిక వ్యాధితో ఇబ్బందులు పడేవారికి ఎన్నికల విధుల నుంచి మినహాయింపు కల్పించాలని కోరారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవిశంకర్, విద్యాధర్‌లు మాట్లాడుతు ప్రభుత్వం ఆర్థిక బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. పీఎఫ్ నిధులు, పార్ట్ పేమెంట్, ఏపీజీఎల్ఐ, సరెండర్ లీవులు, మెడికల్ బిల్లులు సత్వరమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు సుధాకర్‌రెడ్డి, రవి, రాజా రఘువర్ధన్, సెల్వరాజ్, ఆనంద్, శ్రీనివాసులు, సతీష్‌లు జయభాస్కర్, శివకుమార్, రమేష్, వెంకటరమణ, రామక్రిష్ణ, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిడిపి మీటింగ్‌కు వెళ్ళాడని వాలంటీర్ తొలగింపు

**పెద్దమండ్యం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ జిశంకర్ మీటింగువెళ్ళా డని ముసలికుంటకు చెందిన హరిక్రిష్ణావాలంటీర్‌ను తొలగించడం ఎంతవరకూ న్యాయమని టిడిపిమండల అధ్యక్షుడు జిట్టావెంకటరమణ అన్నారు. ఇదే వైసీపి పార్టీ పార్టీలకతీతంగా సామాజికన్యాయం,సేవచేయడమా అనిప్రశ్నించారు. వైసీపికక్షసాధింపులుతప్ప ప్రజలకు మేలుచేయడం లేదని,వారిబందు వర్గాలకు,కావలసినవారికి అన్నిపథకాలు వర్తింప చేయడంతప్ప,టిడిపి, జనసేన పార్టీనాయకులంటే ఇండ్లు,పెన్షన్,రేసన్‌కార్డులు అర్హతున్నా రానీకుండాచేయడం,వాలంటీర్లనుతొలగించి పైసాచిక ఆనందంపొంద స్థానిక ప్రజాప్రతినిధులకు మామూలే.కక్షసాధింపులు,ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, ఎదురిస్తేదాడులు చేయడం వారినైజంఅనిఎద్దేవాచేశారు. ఇవి అన్నీప్రజలు గమని స్తూన్నారని,రానున్నఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెపుతారన్నారు.అధికారులైనా ఇలాచేయడం ఎంతవరకూ న్యాయమో ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. అధికారులు విధుల్లో ఉన్నావాలంటీర్ నుతొలగించడం మంచిపద్ధతికాదని హెచ్చరించారు.హరిక్రిష్ణనువిధుల్లో కితీసుకుని న్యాయంచేయాలన్నారు.

## కిటకిటలాడిన శనేశ్వరాలయం

**రామసముద్రం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో వెలసిన శనేశ్వర స్వామి వారికి ప్రీతిమైన శనివారం ఉద యం స్వామివారికి అభిషేకలు, పంచామృతాభిషేకాలు పూజారి నాగార్జున నిర్వ హించారు. స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు ప్రత్యేక అలంకరణలు చేశారు. వచ్చిన భక్తులకు మహా మంగళహారతి ఇచ్చి భక్తులకు దర్శనభాగ్యం కల్పించి భక్తులకు పూజారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## తల్లిదండ్రుల కష్టం తెలిసేలా పిల్లలను పెంచాలి

**వేంపల్లె, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ః**




పిల్లలకు ఏ కష్టం తెలి యకుండా పెంచామని తల్లి దండ్రులు గొప్పలు చెప్పకుం డా, కష్టమేమిటో తెలిసేలా సమాజం పట్ల అవగాహన ను కల్పిస్తూ పెంచే బాధ్యత తల్లిదండ్రులపై ఉందని కడ ప రామకృష్ణ మిషన్ అధ్య క్షులు నుపమానందజీ మహ రజ్ అన్నారు. వేంపల్లెలోని స్వామివివేకానంద ఉన్నత పాఠశాల 23వ వార్షికో త్సవ సమావేశంలో ఆయన మట్లాడుతూ తల్లిదండ్రులకు, విద్యార్థులకు అనేక బోధనలు, సూచనలు చేశారు. సర్వశిక్ష అభియాన్ డైరెక్టరు అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జ్ఞానానికి, ఏకాగ్రతతకు స్వామి వివేకానంద మారుపేరన్నారు. చదువుతోపాటు సంస్కారం, జ్ఞానంతో పాటు లోకజ్ఞానం, ఆధ్యాత్మిక భక్తి భావాలను కలిగి ఉండాలని ఆకాం క్షించారు. ఎంఈవో సాదిక్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో మమేకమై, రోజూ గంటసేపైనా వారితో గడపాలని, ఎప్పటికప్పుడు వారిని గమనిస్తూ ప్రోత్స హించాలని కోరారు. ఎంఈవో 2 స్టాలిన్ మాట్లాడుతూ మానసిక దృఢత్వానికి మూలం శారీరక దృఢత్వం నానరు. శారీరక వ్యాయామం కోసం ఆటలు, యోగ, మొదలైనవి అవసరమని ఆయన తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ స్వామి వివేకానందుని జననం తెలుగుతిథి, వార, నక్షత్రాలను వివరిస్తూ స్వామి వివేకానందుని అడుగుజాడల్లో పాఠశాల ఏ విధంగా పయనిస్తుందో సోదాహరణంగా తెలిపారు. అనంతరం మండల స్థాయిలో వివిధ కేటగిరిలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులను పాఠశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల స్థాయిలో అందించారు. పదవ తరగతిలో గరిష్ట మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు.

## నరసింహ స్వామి సేవలో కమిషనర్

గోపవరం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త;



నూతనంగా బాధ్యతలను స్వీకరించిన మున్సిపల్ కమీషనర్ కృష్ణ భక్తి శ్రద్దలతో శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి పూజాభిషేకాలను శనివారం నిర్వహింప చేసారు. మండలంలోని వల్లెరవారి పల్లెకు సమీపాన వెలసిన స్వయంభూగా వెలసిన స్వామికి పలు రకాలైన పూల మాలలతో చేసిన అలంకరణను కన్నుల పండుగగా భక్తులు దర్శించుకొన్నారు.ఆలయ పూజారి పెంచలయ్య అందించే సేవల పట్ల ప్రజలు ఆనందోత్సాహాలను తెలిపారు.స్వామి కార్యక్రమం వీడియో ద్వారా సుదూర ప్రాంతాలకు ప్రసారం అయింది. అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలను పంపిణీ చేసారు.దాతల ఆర్థిక సహకారంతో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది,గ్రహ దోషాలకు గురైన వారికోసం ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ప్రభాకర్

రామాపురం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



రామాపురం మండల అభివృద్ధి అధికారిగా డి.ప్రభాకర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా పామిడి మండలంలో ఎంపీడీవోగా పని చేస్తూ రామాపురం మండలానికి బదిలీ అయినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో హైదర్‌వల్లీ చక్రాయపేట మండలానికి బదిలీపై వెళ్లారన్నారు.

## హౌసింగ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించిన కడప ఆర్డీవో

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:

జగనన్న లేఅవుట్ కాలనీలకు సంబంధించిన హౌసింగ్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని కడప ఆర్డీఓ మధుసూదన్ మండల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. రోజుకు 50 చొప్పున లక్ష్యంగా చేసుకొని ఇక్కడ ఎలాంటి పొరపాట్లు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించి రిజిస్ట్రేషన్ పనులను వేగవంతం చేయాలన్నారు. జగనన్న గృహ నిర్మాణ పనులను పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు అంజనా గౌరీ, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీపతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివద్ధి
## ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



కేవి.పల్లె, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:

రాష్ట్ర సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివద్ది చెందుతున్నట్లు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వగళ్ల కరీమ కళ్యాణమండపంలో వైకాపా నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహిస్తున్న తరుణంలో తెదేపా నాయకులు ప్రజలకు లేనిపోని హామీలను గుప్పించి ఓటర్లను ప్రలోభపెడుతున్నారన్నారు. వైకాపా నాయకులు ప్రతి గ్రామంలోకి వెళ్లి కార్యకర్తలతో కలిసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు వాటిని పార్టీల కతీతంగా లబ్దిదారులకు అందిస్తున్నారని ప్రతి ఇంటికి ప్రభుత్వం ద్వారా లక్షలరూపాయలు అందుతున్న పలు సంక్షేమ పథకాలు గురించి వివరించి జగన్‌తోనే రాష్ట్రాభివద్ది చెందుతుందని మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని ప్రజలకు వివరించాలన్నారు. ఈనెల 11న అనంతపురంలో జరిగే సీఎం సభను విజయవంతం చేయడానికి ప్రతి గ్రామం నుంచి నాయకులు కార్యకర్తలు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ కారపాకుల భాస్కర్‌నాయుడు, రాజంపేట పార్లమెంటు ఇన్‌చార్జి నరసింహారెడ్డి, జడ్పీటీసీ గజ్జల శ్రుతీశనురెడ్డి, ఎంపీపీ ఈశ్వరమ్మ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యల్లయ్య, మాజీ జడ్పీటీసీ జయ రామచంద్రయ్య, కోఆప్షన్ సభ్యులు సైఫుల్లాఖాన్, సర్పంచిలు, ఎంపీటీసీలు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో ప్రజలకు అవగాహన

ముద్దనూరు, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని కొర్రపాడు గ్రామంలో శనివారం పశు విజ్ఞాన బడి కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జమ్మలమడుగు పశు సంవర్ధక శాఖ డిప్యూటి డైరెక్టర్ డాక్టర్ యన్. ఏ శ్రీనివాసులు హాజరయ్యారు. ఆయన పాడి రైతులకు, గొర్రెల కాపరులను, వారి పశువులకు పశు భీమా(పశువులకు ఇన్సూరెన్స్) చేసుకోవాలని సూచించారు. ప్రతి మూడు సంవత్సరాలకు ముర్రా జాతి గేదెలకు, జెర్సీ, హెచ్.యఫ్ ఆవులకు, ఒంగోలు జాతి ఆవులకు 30,000రూపాయలకు రైతు 384 రూపాయలు ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టాలని, నాటు ఆవులు, గేదెలకు 15000 రూపాయలకు 192 రూపాయలు ఇన్సూరెన్స్ ప్రీమియం రైతులు కట్టాలని, గొర్రెలు మరియు మేకలకు 6000రూపాయలకు రైతు వాటా 36 రూపాయలు ఇన్సూరెన్స్ ఒక సంవత్సరానికి ప్రీమియం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపురం పశు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ రాజు పాల్గొన్నారు.

## ప్రవీణ్ ఆధ్వర్యంలో బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని నాలుగో వార్డు మరియు 35వ వార్డులో శనివారం నిర్వహించిన బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి మరియు ఆయన సతీమణి మోనికారెడ్డి, సోదరి హరితారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మిని మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు సుబ్బు, 34వ వార్డు రాఘవ, 40వ వార్డు పల్లా లక్ష్మీదేవి, పొట్టిపాటి గంగాధర్, కె.వి కృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య, 38వ వార్డు సునీల్‌కుమార్, మాజీ కౌన్సిలర్ పాణ్యం సుబ్బరాయుడు, పర్లపాడు చంద్ర, మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, హోటల్ మధు, టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామసముద్రం మండలమంటే ప్రత్యేక అభిమానం

- ఇక్కడ నా అభిమానులే అధికం
- నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్



రామసముద్రం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :

మదనపల్లె నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ శనివారం రామసముద్రం మండలంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిస్సార్‌అహ్మద్ మాట్లాడుతూ రామసముద్రం మండలం అంటే నియోజకవర్గంలోనే నాకు ప్రత్యేక అభిమానం ఉందని, ఇక్కడివారు నాపై, వైసిపి పార్టీపై అభిమానం చూపి అఖండ మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశానికి ముందుగా వైసిపి నాయకులు బాణసంచాపేల్చి, మంగళవాయిద్యాలు, బళ్ళారిడ్రమ్స్‌తో స్వాగతం పలికారు. అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్‌విగ్రహానికి, వాల్మీకిమహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కురుడుమలైన మహాగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదలు స్వీకరించారు. యువనాయకులు సిహెచ్ ప్రకాష్ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. కార్యకర్తల సమావేశంలో నిస్సార్‌అహ్మద్ ఇంటింటా తిరిగి వైసిపి అమలు చేస్తున్న పథకాలపై వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో తిరిగి వైసిపిని గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ జింకా చలపతి, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ షమీంఅస్లాం, ఎంపిపి కుసుమకుమారి, జడ్పిటిసి రామచంద్రారెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, నందరెడ్డి, సుబ్బారెడ్డి, లక్ష్మీపతి, సుబ్రమణ్యం, బిసి నాయకులు గెవెన్న, రెడ్డప్ప, గంగాధర్‌నాయుడు, జింకల శీన, మస్తాన్‌రెడ్డి, చరణ్, బాలప్ప, ఈశ్వర్, దొడ్డిపల్లె ఆనంద్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



పులివెందుల రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :

వైకాపా ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిలు అనా న్నరు. పులివెందుల మున్సిపాలిటీలోని వెలమవారిపల్లె వార్డు సచివాలయ పరిధిలోని బొగ్గుడుపల్లె, పోలేపల్లె గ్రామాలలో శనివారం గడపగడ పకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అంతేకాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎటువంటి సిఫార్సులు లేకుండా పథకాలు అందిస్తున్న ఘనత వైకాపాదే అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవి నాష్‌రెడ్డిలను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనరు రమణారెడ్డి, వైస్‌ఛైర్మన్ హాఫీజ్, వైకాపా నాయకులు, కార్యకర్తలు

## చిన్నమండెం ఎంపీడీఓగా రామకృష్ణ బాధ్యతలు స్వీకరణ

చిన్నమండెం, ఫిబ్రవరి 3(ప్రభాతవార్త):



త్వరలో జరగనున్న ఎన్నికల నిర్వహణలో భాగంగా జరిగిన బదిలీలలో అనంతపురం జిల్లా నుండి బదిలీపై వచ్చిన బి.రామకృష్ణ శనివారం చిన్నమండెం ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అనుసరించి బాధ్యతలు నిర్వహిస్తానని తెలిపారు.

## మన్నూరు సిఐగా రవీంద్రనాధ్ బాధ్యతలు

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

రాజంపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా రవీంద్రనాధ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. మన్నూరు ఎస్ఐగా పనిచేసిన బత్సవత్సలం రాయచోటికి బదిలీ అయ్యారు. అయితే మన్నూరు స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేస్తూ స్థాయి పెంచడంతో సిఐని నియమించారు. ఈ మేరకు ఎస్ఐ స్థానంలో సిఐగా రవీంద్రనాధ్‌ను నియమించారు. రాజంపేట మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తామన్నారు.

## వైసీపీని ఓడించేందుకు ప్రజలు సిద్ధం

వేంపల్లె, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :

రాష్ట్రంలో వైఎస ఆర్‌సీపీని ఓడించేందుకు ప్రజలు కూడా సిద్ధంగానే ఉన్నారని ఆమ్ ఆద్మీపార్టీ జిల్లా కోఆర్డినేటరు రహంతుల్లా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఎన్నికల ప్రచారం చేస్తూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి నాసిరకం మద్యం కొత్త కొత్త పేర్లతో ఏరులైపారిస్తున్నారన్నారు.దుల్హన్, కల్యాణలక్ష్మి పథకం కింద రూ.లక్ష, రూ.1.10లక్షలు ఇస్తామన నమ్మబలికి పదవ తరగతి పాసై ఉంటేనే అన్న నిబంధన పెట్టి పెళ్లిళ్లు చేసుకున్న అన్నివర్గాల యువతి యువకులను మోసం చేశారని ఆయన ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ రజాక్, మండల సభ్యులు షఫి, ఖదీర్, సలీమ్, అహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ

హెల్మెట్ ధరించండి, ప్రమాదాలను నివారించండి : ఎస్ఐ చంద్రమోహన్

వీరబల్లి, ఫిబ్రవరి 03,ప్రభాత వార్త :

ద్విచక్రవాహన దారులు విధిగా హెల్మెట్ ధరించి ప్రమాధాలను నివారించండి అని మండల ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. శనివారం ఆయన మండలంలోని మట్లి వడ్డెపల్లె వద్ద తన సిబ్బందితో కలసి వాహనాల తనిఖీ చేపట్టారు. రికార్డులు సరిగా లేని వాహనాలకు, మరియు వాహన దారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి వారు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని తెలిపారు. అదే విదంగా ప్రతి వాహనానికి రికార్డులు తప్పని సరిగా కలిగి ఉండాలని తెలిపారు. అలాగే ప్రతి ద్విచక్ర వాహన దారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించి ప్రమాదాల నుండి తనను తాను కాపాడుకోవాలని తెలిపారు. వాహనాలను జాగ్రత్తగా నడిపి వారి వారి గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తప మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి పంపరాదని తెలిపారు. ఈ కార్యక్రమమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దాసరివాండ్లపల్లెలో తాగునీరు స్కీంబోరు ప్రారంభం

గాలివీడు, ఫిబ్రవరి 3(ప్రభాతవార్త):



మండలంలోని గోరాన్‌చెరువు గ్రామ పంచాయతీ దాసరివాండ్లపల్లెలో శనివారం మంచినీటి స్కీంబోరు కుళాయిలు సర్పంచ్ దీప్తి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి సరోజమ్మ, మాజీ సర్పంచ్ దాసరి నాగిరెడ్డి, వైస్ ఎంపీపీ-2 గాలి శ్రీనివాసులు, ఉపసర్పంచ్ అంజలి, గ్రామ వైకాపా నాయకులు దాసరి మధుసూధన్‌రెడ్డి, కొమ్మద్ది వెంకటాద్రి, బ్రహ్మానందరెడ్డి, స్థానికులు శ్రీరాములు, రెడ్డప్ప, రవి, వార్డు మెంబర్లు తదితర గ్రామ వైసీపీ నాయకుల సమక్షంలో ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దీప్తి, వైసీపీ నాయకులు మాట్లాడుతూ తాగునీటితో మహిళలు ఇబ్బందులు గురికాకుండా వేసవి కాలంలో పశువులకు ఇంటి దగ్గర మంచినీటి కొరత రాకుండా, గృహ నిర్మాణాలను చేసుకోవడానికి వీలుగా ప్రతి వీధికి కుళాయి సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే గ్రామంలో అన్ని కాలనీల్లో విద్యుత్, వీధిలైట్లు మరమ్మతులు పనులు కూడా పూర్తి చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ పేరుతో మరో మోసానికి తెర తీసిన జగన్‌రెడ్డి

రాబోయే ఎన్నికల వేళ జగన్‌రెడ్డి కొత్త డ్రామా

తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

పీలేరు, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:



రాబోయే ఎన్నికల్ని దష్టిలో ఉంచుకుని నిరుద్యోగులకు మరోసారి మోసం చేయడానికి జగన్‌రెడ్డి కొత్త డ్రామాకు తెర తీశారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి జగన్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు. ప్రతి సంవత్సరం జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నాలుగన్నరేళ్లుగా చేసిందేమీ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 50వేల892 ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను గుర్తించిందని జగన్‌రెడ్డి కేవలం 6,100 పోస్టులు నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను వంచించడమేనని దుయ్యబట్టారు. నిరుద్యోగుల ఆశలపై నీల్లు చల్లేలా బొత్సా సత్యనారాయణ కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లగక్కుతున్నారన్నారు. 2019 ఎన్నికలలో ఇచ్చిన హామీలలో ఏటా డీఎస్సీ జాబ్ క్యాలెండర్ 2.32లక్షలు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఏమైయ్యాయని ప్రశ్నించారు. అమాంతమైన ధరలు పెంచి కల్తీమద్యం అమ్మకాలతో రోజువారి కార్మికుల జీవితాలు సర్వనాశనం చేస్తున్న జగన్‌రెడ్డికు ప్రజలు క్షమించరన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగం, ఉపాధి కల్పించలేని జగన్‌రెడ్డి చేతగాని తనంతో రాష్ట్ర వ్యాప్తంగా 1745మంది యువత బలవన్మరణానికి పాల్పడ్డారని రాష్ట్రంలో ఉన్న యువత గంజాయి, కల్తీ మద్యం తాగి సైకోలుగా తయారౌతామన్న భయంతో ఉపాధికోసం పొరుగురాష్ట్రాలకు వలస వెళుతున్నారన్నారు.

## వైవియూ వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఫలితాల విడుదల

81.66 శాతం ఫలితాలు



వైవీయూ, ఫిబ్రవరి 3(ప్రభాతవార్త):

యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రొద్దుటూరు వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల మొదటి సెమిస్టర్ ఫలితాలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ విడుదల చేశారు. సివిల్, సి ఎస్ ఈ, ఈఈఈ, ఈసీఈ, ఎం ఈ, ఎం ఎం టి బ్రాంచీలలో 240 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 196 మంది ఉత్తీర్ణత సాధించారని వివరించారు 81..66 శాతం ఫలితాలు వచ్చాయన్నారు. సివిల్ లో 85.71 శాతం, కంప్యూటర్ సైన్స్ లో 90.90 శాతం, ఈఈఈలో 74.41శాతం, ఈసీఈలో 65.21 శాతం , ఎం ఈ లో ఈ లో 78.78 శాతం, ఎంఎంటిలో 100 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఈ సందర్భంగా పరీక్షల విభాగాన్ని అభినందించారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో వై వి యు కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య, ప్రొద్దుటూరు ఇంజనీరింగ్ కళాశాల ప్రధాన ఆచార్యులు సి. నాగరాజు, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి, వైవియు పిజి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్ రఘునాధ రెడ్డి, వై వి యు ఇంజనీరింగ్ కళాశాల డీన్ ఆచార్య కె. రమణయ్య పాల్గొన్నారు.

## ఉద్యాన విశ్వవిద్యాలయ విద్యార్థులచే రైతు సదస్సు

సుంకులగారిపల్లిలో కెవికె ఒనిపెంట శాస్త్రవేత్తల బృందం

మైదుకూరు రూరల్,ఫిబ్రవరి 03,ప్రభాతవార్త:

కడప జిల్లా మైదుకూరు మండలంలో డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం,ఉద్యాన కళాశాల,అనంతరాజుపేట విద్యార్థినిలు సుంకుల గారి పల్లె గ్రామంలో రైతు సదస్సు నిర్వహించారు.గ్రామీణ ఉద్యాన పని అనుభవ కార్యక్రమంలో భాగంగా 16 మంది విద్యార్థులను కృషి విజ్ఞాన కేంద్రంనకు అనుసందానించినారు. విశ్వనాధపురం,టి.కొత్తపల్లి,మరియు సుంకుల గారి పల్లె(మైదుకూరు మండలం)గ్రామంలో వారు అనేక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాలలో ఉద్యాన రైతులకు సూచనలిస్తూ వారి వద్ద క్షేత్రస్థాయి పరిస్థితులపై అవగాహన పెంచుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సదస్సు కార్యక్రమంలో అనంతరాజుపేట,ఉద్యాన కళాశాల అసోసియేట్ డాక్టర్ ఎస్.గోపాల్ పాల్గొన్నారు. ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు పరిణితి చెంది బాధ్యత గల పౌరులుగా మారడానికి ఉపయోగపడుతుందని చెప్పారు.రైతుల పట్ల తమ బాధ్యత పెరిగి సమాజంలోని రైతు స్థానాన్ని తెలిపేలా చేస్తుందని చెప్పారు. కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ యం.బాలకృష్ణ మాట్లాడుతూ ఆతిథ్య గ్రామాలలోని రైతులు తమ విద్యార్థులకు ఎంతగానో సహకరించి వారి కార్యక్రమాలు సజావుగా జరిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యాన కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ రామయ్య సేంద్రీయ వ్యవసాయం రైతుకు ఎంతగానో లాభమని,తద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడు కోవట సులభతరమని చెప్పారు. కీటక నాశనులను ఎక్కువగా వాడటం మనేక ప్రమాదకరమని వివరించారు. తరువాత ఉద్యాన అధికారి,కాశి నాయన మండలం శ్రీరామకృష్ణ మాట్లాడుతూ పి.ఎం.ఎఫ్.ఎం.క్రింద వచ్చే సబ్సిడీలను ఉపయోగించుకుని రైతులు ఎంతగానో లబ్ది పొందవచ్చని కాబట్టి రైతులకు అవకాశాన్ని అందిపుచ్చుకొని విలువ ఆధారిత పదార్థాల తయారీని చేపట్టాలని వివరంచారు.అభ్యుదయ రైతు ప్రతాపరెడ్డి



రైతులు కృషి విజ్ఞాన కేంద్రం,వనిపెంట శాస్త్రవేత్తల సేవలను స్వాధినియుగం చేసుకోవాలని అన్నారు. డాక్టర్ ఎన్.శ్రీవిద్య,డాక్టర్ కాంతి శ్రీ ఆర్.హెచ్.డబ్ల్యూ. ఈ.పి. కార్యక్రమానికి కెవికె ప్రతినిధులుగా నియమించారు. డాక్టర్ దీప్తి కిరణ్,డాక్టర్ దినేష్,ఉద్యాన కళాశాల అనంతరాజుపేట నుండి ఆర్.హెచ్.ఎన్.ఈ.పి. కార్యక్రమానికి ఇన్చార్జులుగా నియమించడం జరిగింది. తమ విద్యార్థులను గ్రామస్తులు చూసిన బాధ్యత మరియు ఆదరణకు ధన్యవాదాలు తెలియజేశారు. డాక్టర్ ఫిరోజ్ హుస్సేన్,డాక్టర్ లావణ్య,కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. సుంకుల గారి పల్లె గ్రామంలో ఎంపీటీసీ దశరథ రామ్ రెడ్డి,టి.కొత్తపల్లి సర్పంచ్ నాగేంద్ర,కార్యక్రమంలో అతిధులుగా పాల్గొన్నారు. విశ్వనాధపురం, టి.కొత్తపల్లి, గ్రామం, సుంకుల గారి పల్లె గ్రామాల నుండి రైతులు మరియు మహిళ రైతులు విరివిగా పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినులు వ్యవసాయ కార్యక్రమాలపై ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. అలాగే వారి కార్యక్రమాలపై ఒక పాంప్లెట్ ను విడుదల చేయడం జరిగింది.అలాగే అభ్యుదయ రైతు మహేశ్వర్ రెడ్డి నర్సరీ పెంపకంలో మెలకువలు గురించి శాస్త్రవేత్తల ద్వారా వివరాలు అందించాలని కోరారు.

## అత్యుత్తమ స్టూడెంట్ చాప్టర్ అవార్డ్



ఇండియన్ కాంక్రీట్ ఇన్సిట్యూట్ అల్ట్రాటెక్ సిమెంట్‌ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధుల నుండి అవార్డు అందుకుంటున్న కందుల గ్రూప్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్రఓబుల్‌రెడ్డి(నాని)

కడప, ఫిబ్రవరి 03,ప్రభాత వార్త :

ఇండియన్ కాంక్రీట్ ఇన్సిట్యూట్, అల్ట్రాటెక్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఐసీఐ-అల్ట్రాటెక్ అవార్డ్స్ 2023 ను నిర్వహించగా కడపలోని కేఎస్‌ఆర్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కు 2023 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక ఇండియన్ కాంక్రీట్ ఇన్సిట్యూట్ బెస్ట్ స్టూడెంట్స్ చాప్టర్ అవార్డు లభించిందని కళాశాల ప్రదానాచార్యులు డాక్టర్ వి.ఎస్ ఎస్ మూర్తి తెలియజేసారు. కె.ఎస్.ఆర్.ఎం ఇంజనీరింగ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె.చంద్ర ఓబుల్ రెడ్డి 2024 ఫిబ్రవరి 1న Novotel విజయవాడలో పివిపి సిద్దార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విజయవాడ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శివాజీబాబు, ఐసిఐ ఎపి చాప్టర్ చైర్మన్ ప్రొఫెసర్ జగదీష్ వెంగళ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ గుర్తింపు కాంక్రీట్ టెక్నాలజీలో శ్రేష్ఠత మరియు సృజనాత్మకత పట్ల చాప్టర్ యొక్క అద్భుతమైన నిబద్ధతను తెలియ జేస్తుందని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యం విద్యార్థుల అంకితభావానికి గర్వపడుతోంది మరియు ఈ రంగానికి నిరంతర సహకారం కోసం ఎదురు చూస్తోందని పేర్కొన్నారు. కాంక్రీట్ టెక్నాలజీలో భవిష్యత్ నాయకులను పెంపొందించడంలో కేఎస్‌ఆర్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఒక దిక్సూచిగా నిలుస్తుందని తెలియజేశారు.

## శ్రీవారికి విశేష పూజలు

బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి3 (ప్రభాతవార్త )



పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామి, ఆభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో శనివారం స్వామివారికి పంచామృతాభిషేకంతోపాటు పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. ప్రత్యేక ఉభయ దాతలుగా అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, రఘు రామయ్య, సల్లగొలుసుల రమణమ్మ, మాలేపాటి సునీల్‌కుమార్,వల్లం కొండు శివ, యాదాళ్ళ జయసింహరాజుతో పాటు పలువురు ఉభయదాతలకు స్వామి వారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయమేనేజర్ మాడపూరు రమణ, కుప్పం సుధాకర్‌తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## టిడిపి హయాంలో పెట్టుబడుల్లో రాష్ట్ర ప్రథమ స్థానం

- వైసిపి పాలనలో స్మగ్లింగ్‌లో రాష్ట్రం ప్రథమ స్థానం
- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష



రాయచోటి, ఫిబ్రవరి 3, ప్రభాత వార్త :

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రాష్ట్రానికి చంద్రబాబునాయుడు కంపెనీలు తీసుకొస్తే జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి గంజాయిని తీసుకొచ్చారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష ఆరోపించారు. శనివారం ఆయన స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో పలు రాష్ట్రాలలో గంజాయి పట్టుబడితే దాని మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండడం జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం అన్నారు. అధికార వైసిపి నాయకుల కనుసనల్లో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా స్మగ్లింగ్ జరుగుతోందని, గంజాయి మత్తులో పడి యువత వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, దీనికి కారణం వైసిపి నాయకులేనన్నారు. ఈ గంజాయి స్మగ్లింగ్‌లో పోలీసులను కూడాత తమ వైపుకు తిప్పుకొని విచ్చలవిడిగా స్మగ్లింగ్ చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపుల కోసం జగన్ ఖాకీలను కూడా ప్రయివేటు ఫ్యాక్టరీగా వాడటంతో వారికి నేరాలు అలవాటైపోయాయన్నారు. గంజాయితో కాకినాడ ఏపీఎస్పీ మూడవ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్‌తో పాటు మరో కానిస్టేబుల్ హైదరాబాద్ పోలీసులకు చిక్కడం చూస్తే ఏపిలో పోలీసులే గంజాయి స్మగ్లర్లుగా మారిన దుస్థితి మనకు కనిపిస్తోందన్నారు. గంజాయి స్మగ్లింగ్ డబ్బంతా తాడేపల్లి ఖజానాకు వెళుతోందని ఆయన తీవ్రంగా దుయ్యపట్టారు. టిడిపి హయాంలో పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో నిలిచిందని, నేడు మన ఆంధ్రప్రదేశ్ వైసిపి పాలనలో స్మగ్లింగ్‌లో ముందు వరుసలలో నిలబడడం సిగ్గుచేటన్నారు. తాడేపల్లి నివాసానికి సమీపంలో అంధురాలిని మానభంగం చేస్తే కూడా ఇంత వరకు దోషులను పట్టించుకోలేదంటే ఇంతటి దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి ఎక్కడైనా ఉన్నాడా? అని ఆయన ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన విజయఢంకా మోగించడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అమీర్‌జాన్, చిన్నమండెం టిడిపి సీనియర్ నాయకులు మల్లు నియోజకవర్గ ప్రచార కార్యదర్శి ఎస్ఎండి రఫీ, ప్రొఫెషనల్ వింగ్ రాయచోటి సోషల్ మీడియా నాయకులు సయ్యద్ కార్యదర్శి ఫైరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చొరవతో పారిశుద్ధ్య పనులు

పోరుమామిళ్ల, ఫిబ్రవరి 3(ప్రభాతవార్త ):

పట్టణంలోని మేజర్ పంచాయతీ పరిధిలోని రోడ్డు విస్తరణ పనులలో భాగంగా మట్టి, దుమ్ము అధికమై ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారి సమస్యను గుర్తించిన సర్పంచ్ యనమల సుధాకర్ పారిశుద్ధ్య కార్మికులతో పనులు చేయించారు. ఇందులో భాగంగా ఆయన దగ్గరుండి రోడ్లు మొత్తం శుభ్రం చేయించారు. ప్రధాన కూడలిలో అధికమైన మట్టిని అదుపు చేస్తూ సర్పంచ్ చర్యలు పట్టడం అభినందనీయమని పలువురు ద్విచ క్రవాహనదారులు, షాపుల వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్‌కె అద్వానికి భారతరత్న బిరుదు పట్ల హర్షం

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ సినియర్ నాయకులు, లాల్‌కృష్ణ అద్వానికి భారతరత్న బిరుదు రావడం పట్ల శనివారం అసెంబ్లి ఇన్‌ఛార్జి గడ్డం చెంగల్‌రాజు, రాష్ట్ర బిజెపి నాయకులు పనతల సురేష్, జయప్రకాష్‌వర్మ, తోట శ్రీనివాసులు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అద్వాని జిందాబాద్, బిజెపి జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ నేతి మిఠాయిలను అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వాకచర్ల సుబ్బారావు, గౌరీకుమార్, సుబ్బారావు, శంకర్‌రాజుతో పాటు రైల్వేకోడూరు మండలానికి చెందిన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.